THE ANDHRAPATRIKA-MADRAS.

ఆంధ్రపత్రిక

318319

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 159 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. మంగళవారం 9-9-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

జనరల్ నజీబ్‌చే ఈజిప్టు ప్రభుత్వాధికార స్వీకారం

సర్వసేనాని ప్రధానిగా మంత్రివర్గం ఏర్పాటు

మూకుమ్మడిగా ప్రముఖ నాయకుల నిర్బంధం

కైరో, సెప్టెంబరు 7 : ఈజిప్టు ప్రధాని వాస్తవిక నియంత అయిన జనరల్ నజీబ్ దేశంలో దాదాపు 52 మంది రాజకీయనాయకులను అరెస్టుచేసి (అరెస్టు వార్తను ఆంధ్ర పత్రిక నిన్ననే ప్రకటించింది.) 16 మంది మంత్రులతో కొత్త ప్రభుత్వాన్ని నేడు ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరంలో ఇంతవరకు ఈజిప్టులో ఏర్పడిన ప్రభుత్వాలలో ఇది ఏడవది. జనరల్ నజీబ్ మొదటి విప్లవాన్ని తెచ్చిన ఏడువారాల అనంతరం ఇది అధికారంలోకి వచ్చింది.

దేశంలో భారీఎత్తు అరెస్టులన్నీ పూర్తి అయిన అనంతరం కొద్దిగంటల్లోనే ఈ ప్రభుత్వం అధికారంలోకివచ్చింది.

ఇంతవరకు ప్రధానిగావున్న అలీ మెహర్ భూమిసంస్కరణలను వెంటనే అమలుజరపడానికి నిరాకరించినందువల్లనే, జనరల్ నజీబ్ ఈ కొత్తప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. తమతమ పార్టీలలో కుళ్లునంతా కడిగివేయవలసిందన్న ఈ త్రయ్యను ఆదరించకపోయినందువల్లనే జనరల్ నజీబ్ ఈ రాజకీయనాయకులను అరెస్టు చేశారు. మనం తెచ్చిన విప్లవం ఒక రాజుమీదే కాదు; రాజును ఆశ్రయించివున్న అవినీతిమీద కూడాను. ఈ అవినీతికి రాజు వట్టి చిహ్నం మాత్రమే. అందు

(2-వ పేజీ చూడుడు)

స్వచ్ఛ భారత్

ఆచార్యభావే ఉద్యమం

కాశీలో నేడు ప్రారంభము

కాశీ, సెప్టెంబరు 7 : ఆచార్య వినోబాభావే నేడు యిక్కడ 'స్వచ్ఛ భారత్' ఉద్యమమును ప్రారంభించారు. దేశంలోని పట్టణాలను, నగరాలను పల్లెలను పరిశుభ్రమైనవిగాను, ఆరోగ్యదాయకమైనవిగాను చేయవమే ఈ ఉద్యమ ఉద్దేశము. అనేకవందల సాంఘిక సేవకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మునిసిపల్ పనివారు చీపుళ్లు తట్టలు, పారలు పట్టుకొని నేవబజారునుండి కాశీలోని ఘట్టములను, రోడ్లను, సందులను పరిశుభ్రం చేశారు. వాలంటీర్లు రామభజనచేస్తూ తమ ప్రక్రమాలను పరిశుభ్రంగా వుంచాల్సిందని నాగరికులను హెచ్చరిస్తూ వీధులలో తిరిగారు. ఆచార్య వినోబాభావే త్రిలోచన ఘట్టము వద్ద మురుకికాల్వలను పరిశుభ్రం చేశారు. రాజ్ఘాట్ వద్ద అశుద్ధమును తీసివేసి ఆ స్థలమును పరిశుద్ధం చేశారు. ఘట్టాలపొడుగునా మునిసిపల్ బోర్డువారు నిర్మించవున్న మురుగుదొడ్లలో మొదటిదానిని ఆచార్యభావే తెరిచారు. శుద్ధభారతి ఉద్యమమును బాగా సాగిస్తామని మునిసిపల్ బోర్డు అధ్యక్షుడు ఆచార్యునికి వాగ్దానం చేశారు. నగరములలో పరిస్థితులు దుర్భరమవుతున్నందువల్ల ఈ ఉద్యమమును తాను ప్రారంభించవలసివచ్చిందని ఆచార్యభావే చెప్పుతూ ఇలా అన్నారు : "తమ ప్రాంతమును పరిశుభ్రం చేసుకునేపని ప్రజల దైనిక విధులలో ఒకటిగా వుండాలి. విద్యార్థులు ఈ ఉద్యమమును చేపట్టాలి; ఈ సందేశాన్ని దేశమునందలి ప్రతి గృహమునకూ అందజేయాలి. విద్యాబోధనా సంస్థలు ఈ సేవను తమ పాఠ్యక్రమములో ఒకటిగా చేర్చాలి."

ముల్కీ సర్టిఫికెట్ నిబంధనల పరిశీలనకై మంత్రివర్గ ఉపసంఘ నియామకం

హైదరాబాదు, సెప్టెంబరు 7 : ముల్కీ సర్టిఫికెట్లు ఇచ్చే విషయమై ఇప్పుడున్న నియమనిబంధనలను పరిశీలించుటకున్నూ, ప్రభుత్వ ఉద్యోగాలలో ముల్కీలకే ఎక్కువ ప్రాముఖ్యం లభింపజేయడంలో ఆ నిబంధనలు మరింత బాగా పనిచేసేటట్లు వాటిని ఇంకింత గట్టిగా విధించి బిగించుటకు సాధనమార్గాలను సూచించుటకున్నూ ఈ క్రింది 4 గురు సభ్యులతో ఒక మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయబడింది.

ఎక్సైజుమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, ఆర్థికమంత్రి డాక్టర్ జి.యస్. మెల్కోటే, పబ్లిక్ వర్క్సు మంత్రి నవాబ్ మెహదీ నవాజ్ జంగ్, విద్యామంత్రి ఫూల్చంద్ గాంధీగారు ఈ ఉపసంఘంలో ఉన్నారు. గాంధీగారు కన్వీనరుగా ఉంటారు.

ఈ ఉపసంఘంవారు రేపు 10వ తేదీనుండి తమ పని ప్రారంభిస్తారు. ఉద్యోగుల ప్రతినిధులనూ, ఇతర సంస్థలవారినీ కలుసుకొని వారి అభిప్రాయాలు తెలుసుకొనుటకు ఈ ఉపసంఘంవారికి అధికారం ఇవ్వడమైంది.

ముఖ్యమంత్రితో సంప్రతింపులకు విద్యార్థుల కమిటీ

హైదరాబాదు, సెప్టెంబరు 7 : విద్యార్థుల కోర్కెలను గురించి ముఖ్యమంత్రితో శాంతియుతమైన సంప్రతింపులు జరుపుటకు వివిధ కళాశాల యూనియన్ల తాలూకు 7 గురు కార్యనిర్వాహకులతో అడ్‌హాక్ కమిటీ ఒకటి నేడు ఏర్పాటు చేయబడింది. మరి 6 గురు విద్యార్థులను కూడ అందులో కోఆప్టు చేసుకోవున్నారు.

పాఠశాలలు తిరిగి ప్రారంభం

హైదరాబాదు సికిందరాబాదు నగరాలలో పాఠశాలలన్నీ రేపు మొదలు ఇంకో వారంరోజులు మూసి వేయాలని ప్రభుత్వంవారు ఉత్తర్వు చేశారు.

నగరం మొత్తం ఇవాళకూడా అంతా ప్రశాంతంగానే ఉంది. ఎక్కడా, ఏట్టి అల్లర్లూ జరగలేదు.

నైజాం మద్రాసు కార్యక్రమంలో మార్పు

[illegible] సెప్టెంబరు 8 : [illegible] మద్రాసు [illegible] అక్టోబరు మాసంలో [illegible] తెలుస్తున్నది.

హైదరాబాదు ఉపఎన్నికలు

మిగిలిన రెండుచోట్లలోనూ ప్రశాంతంగా పోలింగు

హైదరాబాదు, సెప్టెంబరు 7 : హైదరాబాదు శాసనసభలో ఖాళీ పడిన మరిరెండు స్థానాలకు మానుకొండ, పెద్దమునగాల నియోజకవర్గాలలో ఇవాళ ఉపఎన్నికలు జరిగాయి. హిటిలో, ఖాళీగావున్న 6 స్థానాలకూ ఉపఎన్నికలు పూర్తిఅయినట్లే.

ఈ 2 నియోజకవర్గాల్లోనూ కాంగ్రెసు, పి. డి. యఫ్.ల మధ్య ద్వంద్వ పోటీ జరిగింది. ఉభయత్రా పోలింగు ప్రశాంతంగానే జరిగినట్లు తెలిసింది.

ఆంధ్రరాష్ట్ర సత్యాగ్రహాన్ని తీవ్రతరంచేయడానికి కొత్త కార్యక్రమం

స్వామీ సీతారాం ప్రకటన

ప్రస్తుతపద్ధతి విఫలమైనందునే యిది సంకల్పింపబడినదని వివరణ

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, సెప్టెంబర్ 8 : సత్వరం ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించే నిమిత్తం, సత్యాగ్రహాన్ని తీవ్రతరం చేయడానికి స్వామీ సీతారాం నిశ్చయించారు. ఇంతవరకూ అనుసరిస్తున్న పద్ధతులు, ఫలించనందుకే యీ కొత్త కార్యక్రమం తయారు చేయవలసి వచ్చిందని, అహింసా విధానాన్ని తు. చ. తప్పకుండా, ఆంధ్రప్రజ యీ కార్యక్రమాన్ని అమలు జరపాలని స్వామీజీ ఆదేశిస్తున్నారు. కొత్త కార్యక్రమంలో ముఖ్యాంశాలు, అక్కడక్కడా వీలునుబట్టి, అన్నిగాని కొన్నిగాని పనులు జరుపవచ్చు. ఈ కార్యక్రమంలో పేర్కొనబడిన కొన్ని అంశములు, యింతకుముందే అమలులోనికి వచ్చినవి. వెంటనే ఆచరణలో పెట్టవలసిన పనులు.

పంచాయతీ బోర్డులు, జిల్లా బోర్డులు, పురపాలక సంఘాలు, పాఠశాలలు అన్నీ తెరలు ఉన్నప్పుడు వాటి కార్యకలాపాలు సాగకుండా, మొదటినుంచీ, తుదివరకూ యీ క్రింది నినాదాలు చేయాలి.

ఇదే విధంగా, ఆంధ్రరాష్ట్ర స్థాపనకు, ఒప్పుకోవని ఆంధ్ర శాసనసభ సభ్యుల యిళ్ళవద్దకుండా పికెటింగ్ చేయాలి.

బయటకు పెటవంతవరకూ అనువైన

(2-వ పేజీ చూడుడు)

హైదరాబాదు పోలీసు కాల్పుల విచారణ

హైకోర్టుజడ్జి నియామకం

హైదరాబాదు, సెప్టెంబరు 7 : ఇటీవల హైదరాబాదులో జరిగిన కాల్పులనుగురించి విచారణ జరుపుటకు హైదరాబాదు ప్రభుత్వంవారు హైదరాబాదు హైకోర్టు ప్యూనీజడ్జి పి. జగన్మోహనరెడ్డిగారిని నియమించారు.

రాష్ట్రసాధనకు, కరువు నివారణ పనులకు సత్యాగ్రహం

ముఖ్యమంత్రి రాజగోపాలాచారి అభిప్రాయం

మద్రాసు, సెప్టెంబరు 8 : "ఆంధ్రరాష్ట్ర విభజననుగూర్చి మద్రాసు ప్రభుత్వ విధానమేమో అందరికీ తెలిసే ఉన్నది. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం కోసం ప్రారంభించిన సత్యాగ్రహం పూర్తిగా తప్పుఅనీ, అనాలోచితంగా ఆరంభించినదనీ నా అభిప్రాయం" అని మద్రాసు ప్రభుత్వ ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారు ఇవాళ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి స్వామీ సీతారాం ప్రారంభించిన సత్యాగ్రహోద్యమాన్ని గూర్చి కోటప్ప ఎదుట జరుపుతూన్న ప్రాయోపవేశాన్ని గూర్చి ప్రభుత్వం అభిప్రాయం అడిగ్గా చెప్పారు.

రాయలసీమలో క్షామ నివారణకు ప్రభుత్వంవారి ఏర్పాట్లు చాలడం లేదని, అవి హెచ్చు చెయ్యకపోతే సత్యాగ్రహం ప్రారంభిస్తామని మదనపల్లి తాలూకా కాంగ్రెసువారు చేసిన తీర్మానాన్ని ప్రభుత్వంవారు గమనించారాఅని ప్రశ్నించగా "ఈ వ్యవహారాలు ఎల్లా తేలుతాయో చూడాలి" అన్నారు.

పుంగనూరులో 3 వేలమంది రైతులు పూనిన రెండురోజుల నిరాహారదీక్షను గూర్చి అడిగ్గా ఇల్లాఅన్నారు : "వారు ఈ విధంగా పంపిన తంతి అందినది. సత్యాగ్రహాలు అనేకరకాలుగా వెల్లివిరుస్తున్నాయి. కొందరు కోర్టులదగ్గర నిరాహారం చేసి కోర్టుపన్ని స్తంభింపచేసి అదీ సత్యాగ్రహమే అంటున్నారు. క్లిష్టమైన సమస్యలు ఆవేశంతో కొందరగా ప్రారంభించే

కొరియా శాంతి సంప్రతింపులలో ఈసంవత్సరంనుంచీ ఉభయ పక్షాల మధ్య జరుగుతున్న వాద ప్రతివాదాలను, ప్రత్యేకించి రికార్డు రూపములో తయారుచేసి వుంచారు. ఏ నాటికీ శాంతి లాంఛనమూ తేలకుండా వున్న ఈ శాంతికాండ సంపుటాలు ఇప్పటికి, మానవుని ఎత్తుకుమించి ఏడు అంగుళాల వరకూ పెరిగినై.

సత్యాగ్రహాలవల్ల పరిష్కారం కాలవు. రాయలసీమలో క్షామనివారణకు ప్రభుత్వంచేసిన సౌకర్యాలలో ప్రజలు, మీరు కూడా విసుగెత్తిపోయి ఉండాల్సింది."

భూదానయజ్ఞానికి ఇంతవరకూ మూడున్నర లక్షల ఎకరాలు లభ్యం

నాగపూరు, సెప్టెంబరు 7 : ఆచార్య వినోబాభావే 16 నెలలక్రిందట ప్రారంభించిన భూదానయజ్ఞానికి 3,50,000 ఎకరాలభూమి లభించిందని ఆచార్యభావే కార్యదర్శి శ్రీ దామోదర్‌దాస్ ముందాడా గారు నేడు యిక్కడ పత్రికా ప్రతినిధుల సభలో ప్రకటించారు. ఈ సందర్భమున శ్రీ దామోదర్‌దాస్ ఇంకా ఈ క్రింది వివరాలను తెలిపారు : ఈ మూడు లక్షల 50 వేల ఎకరాలు 13 వేలమంది దాతలనుండి లభ్యమయింది. ఉత్తరప్రదేశ్‌లో 3,10,000 ఎకరాలు, తెలంగాణాలో 20,000 ఎకరాలు, మధ్యప్రదేశ్‌లో 9,000 ఎకరాలు, తక్కినవి వింధ్యప్రదేశ్, రాజస్థాన్, మధ్య [illegible], [illegible], [illegible]లలోను [illegible]. [illegible] 13 [illegible] ఎకరాలు, ఉత్తరప్రదేశ్‌లో 10 [illegible] ఎకరాలు, మధ్యప్రదేశ్‌లో 1,000 ఎకరాలు, రాజస్థాన్‌లో 1,000 ఎకరాలు భూమి లేనివారికి పంచబడింది.

ఉత్తరప్రదేశ్ అన్ని జిల్లాలలోను భూమి లేనివారికి భూమి పంచడం అక్టోబరు, గాంధిజయంతి నాడు ప్రారంభమవుతుంది. భూమి లేనివారికి భూమి మార్చ్పుచట్టాన్ని హైదరాబాదు, వింధ్యప్రదేశ్, రాజస్థాన్ యిదివరకే చేశాయి. త్వరలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వము, మధ్యప్రదేశ్ ప్రభుత్వమూ యిందుకుగాను త్వరలో శాసనసభలలో చట్టాలు ప్రతిపాదిస్తవి.

1957 సం॥ లో లక్ష్యసిద్ధి

ఆచార్యభావే సెప్టెంబరు 12న బీహారులో సంచారం ప్రారంభిస్తారు. ఈ సంచారం 8 మాసాలపాటు జరుగుతుంది. 1957 సం॥ము నాటికి అనగా 1857 సంవత్సర [illegible] ప్రథమ స్వాతంత్ర్య పోరాటం శతాబ్దిఉత్సవం నాటికి తాను లక్ష్యంగా పెట్టుకొన్న 5 కోట్ల ఎకరాలు చేకూరాలని ఆచార్యుడు వాంఛిస్తున్నారు. భారతదేశమునందలి 250 జిల్లాలు చేరి 2 లక్షల ఎకరాలు సమర్పించినప్పుడే ఈ లక్ష్యం సిద్ధించ వీలవుతుందని ఆచార్యుడు తలుస్తున్నారు. ఆచార్య వినోబాభావే ప్రారంభించిన సాంఘిక-ఆర్థిక విప్లవ పరిసమాప్తిని సూచించే ఉత్సవం ఆ సంవత్సరంలో జరుపుకోవచ్చును. అహింస, ప్రేమ, పరస్పర విశ్వాసాలను ఆర్థిక అసమత్వాన్ని తొలగించడానికి ఎలా ఉపయోగించుకొనవచ్చునో ఈ 16 మాసాల్లో కలిగిన ఫలితాలు నిరూపించాయి. గాలి, నీరు, వెలుతురువలె భూమి భగవంతుడిదని ప్రతిగ్రామమూ భావించినప్పుడే నిజమైన విప్లవం వస్తుందని ఆచార్యభావే అభిప్రాయము. ప్రతి కర్షకునికి పని అప్పుము చూపడం మాత్రమే గాక గ్రామ స్వయంసమృద్ధి సర్వతోముఖాభివృద్ధి చేకూర్చడమే ఈ ఉద్యమ పరమార్థమని ఆచార్యభావే భావిస్తున్నారు. ఈ ఉద్యమంలో పత్రికలు చూపిన శ్రద్ధకు నేను అత్యంత కృతజ్ఞతా బద్ధుడనై వున్నాను."

ఆసియా దేశాల విద్యార్థులకు ప్రత్యేక సాంకేతిక శిక్షణ

వాషింగ్టన్, సెప్టెంబరు 8 : 13 ఆసియా దేశాల తాలూకు విద్యార్థులకు సుమారు ఒక పాతికమందికి భారత ప్రభుత్వం ఫారెస్టు రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లోను డెహ్రాడూన్‌లోని అటవీశాస్త్ర కళాశాలలోను ప్రత్యేక శిక్షణ సౌకర్యాలు కల్పించడానికి అంగీకరించినట్లు ఈ వేళ అయిక్య రాజ్యకార్యాలయ విద్యావ్యవసాయిక సంస్థవారు ప్రకటించారు.

మొన్నటి అల్లర్ల సందర్భంగా

ఇద్దరు ఫ్రంట్ యం. యల్. ఏ. ల, ఇద్దరు పత్రికాసంపాదకుల అరెస్టు

సికిందరాబాదు, సెప్టెంబరు 8 : హైదరాబాదు శాసనసభ సభ్యులు (పి. డి. యఫ్.) పాపిరెడ్డి, సయిద్ హుసేన్‌గార్లను హైదరాబాదు సిటీ పోలీసులు ఈఉదయం అరెస్టుచేశారు.

ఇటీవల నగరంలో నడచిన అల్లర్ల సందర్భంగా ఈఅరెస్టులు జరిగినట్లు తెలుస్తున్నది.

'ఇత్తెం' అనే ఒక ఉర్దూ దినపత్రిక ప్రధాన సంపాదకురాలు సాదత్ జహాన్ బేగమునూ, సంపాదకుడు సయ్యద్ మూర్తీజా ముజ్తాహిదానీ, 'ఖుర్షీద్' అనే మరొక ఉర్దూ దినపత్రిక సంపాదకునినీ కూడ ఈ ఉదయమే కస్టడీలోకి తీసుకున్నారు. ముల్కీ ఆందోళన సందర్భంగా ఉద్రేకం రెచ్చగొట్టే ఆవాలో చిత్రవార్తలు వ్రాయటమే వీరి అరెస్టుకు కారణమైనట్లు తెలుస్తున్నది.

మరికొన్ని అరెస్టులు

మరికొందరు 'గమానీ ఆసాములను' పోలీసులు ఇవాళ అరెస్టు చేశారు. ఈ సందర్భంలో ఇంతవరకూ అరెస్టయినవారి మొత్తం 850.

ఖైదీల భాషాసక్తి

—(౦)—

హైద్రాబాద్ జెయిల్లో హిందీ పరీక్షలు

హైదరాబాదు, సెప్టెంబరు 7 :- హైద్రాబాదు హిందీ ప్రచార సభవారు ఇటీవల జరిపిన వివిధ హిందీ పరీక్షలకు హైదరాబాదు సెంట్రల్ జైలులోని ఖైదీలు 33 మంది హాజరైనారు.

ఖైదీలకొరకై సభతరఫున ఆ జెయిలులో వయోజన విద్యాబోధన తరగతులు ప్రత్యేకంగా నడుపబడుతున్నాయి. వారున్నూ చదువులో చాలా ఆసక్తి చూపుతున్నారని సభా ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ ఖైదీలకు చదువు ఉచితంగానే చెప్పిస్తున్నారు. వీరికి పరీక్ష రుసుముకూడ లేదు.

వర్ణభేదాలను తగ్గించుకొని భారత సంస్కృతికి దోహదం చేయండి

పూనా విద్యార్థులకు జయకర్ ఉద్బోధ

పూనా, సెప్టెంబరు 7 : స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యార్థులు ఇతర వర్గముల, మతముల విద్యార్థులతో కలిసిమెలిసి ఉండే అవకాశం ఏర్పడిందని, ఇది విద్యార్థులకు వరప్రసాదమని కాథలిక్ విద్యార్థుల సమితి వార్షిక సభలో ఉపన్యసిస్తూ పూనా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా॥ జయకర్ అన్నారు. అన్ని మతములవారినీ, అన్ని వర్గాలవారినీ సమంగా చూడడమే ప్రభుత్వ విధానమవడంవల్ల విద్యార్థులు, వర్ణ మత విభేదాలు లేకుండా వీరు ఆశయాలకు అనుగుణమైన పంథాలో ముందుకు వచ్చునని జయకర్‌గారు అన్నారు.

గవర్నరు శ్రీ గిరిజాశంకర్ బాజ్‌పాయ్‌గారు అధ్యక్షత వహిస్తూ విద్యార్థులు తమ మత, వర్ణవిభేదాలను తగ్గించుకొని భారత విజ్ఞానానికి దోహదం యిచ్చి భారతదేశాన్ని విజ్ఞాన జ్యోతిగా చేయాలని ఉద్బోధించారు.

ద. ఆఫ్రికా భారతీయుల సమస్య

దర్బాన్‌లో 21 మంది అరెస్టు

కాబూల్, సెప్టెంబరు 7 : దక్షిణ ఆఫ్రికా భారతీయుల సమస్యను జనరల్ అసెంబ్లీ ఎదుట చర్చకు పెట్టించాలని భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని ఆఫ్ఘనిస్థాన్ హృదయపూర్వకంగా బలపరుస్తున్నట్లు ఆఫ్ఘనిస్థాన్ సమాచారశాఖమంత్రి ఈ వేళ ప్రకటించారు.

దర్బాన్, సెప్టెంబరు 8 : అనుమతి పత్రాలు లేకుండా నిషేధించబడ్డ తర్వాతి వీధులలో తిరుగుతున్నందుకు, 8 గురు స్త్రీలతో కలుసుకొని అంతా మొత్తం 21 మంది ఆఫ్రికన్లు గతరాత్రి ఇక్కడ అరెస్టు చేయబడ్డారు.

వర్షంకొరకు ఆమరణ ప్రాయోపవేశం

ఇండూర్, సెప్టెంబరు 7 :- ప్రార్థనవల్ల, ఉపవాసంవల్ల భగవత్ కటాక్షం కలుగుతుందని నమ్మే ఒక సదివయస్సువాడు ఈ రాష్ట్రంలోని సెంధ్వాలో ఒక దేవాలయంలో 'ఆమరణ నిరశన వ్రతం' ఆచరిస్తున్నారు. ఈయన కల్లి మూసుకొని, అన్నపానాలు లేకుండా 6 రోజులనుంచి తపస్సు చేస్తున్నాడు. ఇంద్రుడు వర్షంకురిపించి, తన ప్రాణం మాత్రమేగాక అనావృష్టివల్ల ఎండిపోతున్న పైర్లనుగూడ బతికిస్తాడని ఈయన నమ్ముతున్నాడు. నిరశనవ్రతం చూడాల్సిందని ఎంతమంది ఎన్నివిధాల బోధించినా ఆయన వినలేదు. ప్రజలు తండోపతండాలుగా ఆయనదర్శనం చేసుకోడానికి వస్తున్నారు.

"పదాల మార్పుతప్ప అసలు పస ఏమీలేదు"

బ్రిటన్-అమెరికా ప్రతిపాదనలపై పర్షియా ప్రధాని వ్యాఖ్య

టెహ్రాన్, సెప్టెంబరు 7 : పర్షియా నూనె సమస్య పరిష్కారానికిగాను తాను ఎందుకు అంగీకరించలేకపోయిందీ ప్రధాని డా॥ మొసాదిక్ నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ విశదం చేశారు. "ఈ పథకంలో అన్నీ కొత్త మాటలు, కొత్త శబ్దాలు అయినా, అర్థంలో మార్పేమీ లేదు. బ్రిటిష్ ప్రభుత్వం పాతపద్ధతి ఎంతమాత్రం మారలేదు. ఇరానీ ప్రజల భావాలుగాని, ప్రపంచంలో ఇతరత్రా జరుగుతున్న సంఘటనలు గాని, ప్రపంచ పరిస్థితులు గాని వీరికి పట్టినట్లుగాని, వాటిని వీరు ఖాతరు చేయదలచుకున్నట్లుగాని, ఈ ఆంగ్లో-అమెరికన్ పథకంలో ఎచ్చటా కన్పించడం లేదు" అని ఆయన అన్నారు.

బ్రిటన్ ఇంకా ఇరానీ ప్రజలకు షరతులు పెట్టి, అదుపుపెట్టి, ఇదివరకటి భావంవున్నట్లు గూడా ఈ పథకం వ్యక్తంచేస్తున్నది అని ఆయన చెప్పారు. కాని ఎన్నికష్టాలు, ఎట్టికష్టాలు పడవలసివచ్చినా, ఇరాన్ పడుతుంది గాని, అక్రమమైన షరతులకు, అన్యాయమైన పద్ధతులకు తలవొగ్గి, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని, రాజకీయ స్వాతంత్ర్యాన్ని, జాతిగౌరవాన్ని ఎన్నడూ మంటమాత్రం కలపదు అని డా॥ మొసాదిక్, యీ సందర్భంలో స్పష్టం చేశారు.

వట్టి ఆంతరంగిక విషయమైన యీ నూనె సమస్యను తీసుకుపోయి వివిధ ప్రభుత్వాల మధ్య సమస్యగా పరిగణించడం వల్లనే, ఇంతవరకు ఇరాన్ ప్రజలు, ఇరాన్ ప్రభుత్వమూ సాధించిన విజయాన్ని నీర్లపాలు చేద్దామన్న ప్రయత్నం ఈ చర్చిల్-ట్రూమన్ పథకంలోవున్నదని ఆయన అన్నారు. పరిహారం ప్రశ్నను హేగ్ న్యాయస్థానం తీర్పు అనంతరం తిరిగి అచ్చట పంపవలసిన అవసరం ఎంతమాత్రం లేదని, ఆవిషయాన్ని పర్షియా న్యాయస్థానాల్లో తేల్చడమే సరియైనపద్ధతి అని గూడా ఆయన చెప్పారు. అట్లాకాక, ఈ పరిహార సమస్యను అంతర్జాతీయ న్యాయస్థానం తీసుకుపోవాలనుకుంటే, ఏయే అంశాలను దానిముందు వుంచాలో ఖచ్చితంగా నిర్ణయించుకొని మరీ వుంచడం మంచిదని, ఈ నిర్ణయాన్ని నూజీ ఆంగ్లో ఇరానియన్ నూనె కంపెనీ, పర్షియా ప్రభుత్వమూ రెండు అంగీకరించడంగూడా అవసరమని ఆయన వివరించారు.

ఈ నూనె కంపెనీకూడా ఇరాన్ ప్రభుత్వం క్లెయిములు ఏమిటోగూడా డా॥ మొసాదిక్ ఈ సందర్భంలో పేర్కొన్నారు. (1) ఇరాన్‌లో ఆ

(2 వ పేజి చూడుడు)

సమితి నిర్వహణలో కార్యదర్శిదుబారాఖర్చు

బడ్జట్ సంఘ తీవ్రవిమర్శ

ఐక్యరాజ్య కార్యాలయం, సెప్టెంబరు 8 : ఐక్యరాజ్య సమితి నిర్వహణక్రింద ధనం విచ్చలవిడిగా ఖర్చుచేస్తున్నందుకు కార్యదర్శి ట్రిగ్వీలీని బడ్జెట్ సలహాసంఘం ఈవేళ విమర్శించింది.

సమితి కార్యాలయంలోని ఉన్న తోద్యోగుల సంఖ్యను తగ్గించటం, పనితాకిడీ ఎక్కువైన సమయాలలో అదనపు సిబ్బందిని నవిూకరించక ఉన్నవారితోనే సరిపెట్టుకోవటం మసర్జీ పన కాగితపువాడకం బాగా తగ్గించివేయటం, ఇవిగనుక చేస్తే నిదానికనీసం 10 లక్షల డాలర్లయినా కలిసివస్తుందని యీ సలహా సంఘంవారు తమ నివేదికలో గూచించారు.

1953 లో ఐక్యరాజ్యసమితి నిర్వహణక్రింద, ఈ సంవత్సరం అయిన దానికంటె 10 లక్షలడాలర్ల ఎక్కువ అనగా 47,765,000 డాలర్లు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది.

ట్రిగ్వీలీ గనుక పైనచెప్పిన మార్పులన్నీ అమలుజరిపితే, ఈ ఖర్చు ఇంకో 10 లక్షలు తగ్గడానికి అవకాశంవుంది.

1952 ప్రథమార్థంలో భారతదేశ మందుపత్తి అయిన ఉప్పు 605 లక్షల మణుగులు. 1951 ఇదేసమయంలో ఉత్పత్తి అయింది 550 లక్షల మణుగులు.

రామానందతీర్థ కారు తగుల బెట్టడానికి ప్రయత్నం

హైదరాబాదు, సెప్టెంబరు 7 : హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు స్వామీ రామానందతీర్థగారి కారుకు నిన్నరాత్రి మానుకొండలో ఎవరో నిప్పుపెట్ట ప్రయత్నించారు. కాని, ఆయినవారు అదనులో జాగ్రత్త పడడంవల్ల ప్రమాదం తప్పింది. కారు కొద్దిగా చెడింది, అంతే.

నేటి ఉపఎన్నికల సందర్భంలో ప్రచారానికై స్వామీజీ మానుకొండకు వెళ్లివుండినారు. నిన్నటిదినమల్లా పరిసర ప్రాంతాలలో ప్రచార కార్యాలు చూచుకొని రాత్రి 11-30 గంటలకు స్వామీజీ మానుకొండ బసకు చేరుకున్నారు. కారును బసముందర నిలవబెట్టించి, లోపలికివెళ్లి కండుకొన్నారు. అర్ధరాత్రివేళ స్వామీజీ కార్యదర్శి దామోదరుకు ఎందుకోగాని మెలకువ వచ్చింది. అటూ ఇటూ చూసేసరికి కారులో పొగ రాజుతూవుండటం కనబడింది. దగ్గరకు వెళ్లి చూడగా కిరసనాయిలులో ముంచిన గుడ్డపేలికలు కుండుతున్నాయి. వెంటనే మరికొందరి సాయంతో ఆయన అగ్నిశిఖా ఆర్పివేశారు.

స్వామీజీ కారు ఇంటికి తిరిగివచ్చేటప్పుడు ఏదో ఒక జీపుకారు దానివెనకాల వస్తూవుండిందనీ, బహుశా అందులో ఉన్నవారే ఈ దురాగతం చేసివుంటారని అనుమానింపబడుతున్నదనీ దామోదరుగారు చెప్పారు. స్వామీజీ ఆ కారులోనే ఈ ఉదయం ఇక్కడికి తిరిగివచ్చారు.

గంటల పంచాంగం

నందనసంవత్సర భాద్రపద బ॥ షష్ఠి 1952 సం॥ సెప్టెంబరు 9 మంగళవారం బ॥ షష్ఠి సా 7-24 కృ రా 8-30 వర్జ్యం ప 3-18 ల 4-56 కు.

బ॥ సప్తమి సెప్టెంబరు 10 బుధవారం బ॥ సప్తమి సా 7-41 రోహి రె 4-24 వర్జ్యం రా 8-18 ల 9-59కు.



ఆంధ్రపత్రిక

ఒరు చేయని యొసరించిన నరిపరి స్నుపియము రన పునంబున కగు రా కొరులకు వనిపేయుటనికి వరాయణను పరమధర్మపథముల కెల్లన్. (మహాభారతము)

నందన సం॥ భాద్రపద బ॥ చవితి
ఆదివారం

ఈజిప్టు విప్లవం

అందరూ భయపడినట్లే ఈజిప్ట్‌లో సైనిక ప్రభుత్వం ఏర్పడింది. ఫరూక్ రాజును దేశ బహిష్కృతుని చేసిన ఈజిప్ట్ సర్వసేనాని జనరల్ నజీబ్ దేశంలోని ప్రముఖ రాజకీయ నాయకుల నందర్నీ నిర్బంధించి తానే ప్రధాన మంత్రిగా కొత్తప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఫరూక్‌ను రాజ్యభ్రష్టుని చేయుడంలో జనరల్ నజీబ్‌కు కుడిభుజంగావుండి పౌర ప్రభుత్వ వ్యవహారాలను నిర్వహించిన మెహర్ పాషా మంత్రివర్గం రాజీనామా ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడింది. కేవలం భూమి సంస్కరణలను తక్షణం అమలు జరపడంమీదనే ప్రధానమంత్రి మెహర్‌పాషాకు, సర్వసేనాని జనరల్ నజీబ్‌కు అభిప్రాయభేదాలు ఏర్పడ్డంవల్ల ఈజిప్ట్‌లో సైనిక నియంతృత్వాన్ని నెలకొల్పడం అవసరమైందనే వాదం ఏమాత్రం సహేతుకంగా లేదు. దేశంలోని వివిధ రాజకీయ పక్షాల నాయకులు తమ పార్టీలోని విద్రోహులను అవాంఛనీయులను తొలగించని కారణంగా ఆయా పార్టీల ప్రముఖులను అరెస్టు చేయవలసి వచ్చిందనే జనరల్ నజీబ్ వర్గ వాదం కూడా సహేతుకంగా లేదు.

ఈజిప్టు ఆర్థికవ్యవస్థా పునర్నిర్మాణానికి జనరల్ నజీబ్ ప్రతిపాదించిన భూమి సంస్కరణలను అమలుచేయడం అవసరమే. మెహర్ పాషా మంత్రివర్గం మొదట జనరల్ నజీబ్ ప్రతిపాదనల వివరాలను అంగీకరించ లేకపోయినా, ఆఖరుదశలో ఆ ప్రతిపాదనలను పూర్తిగా అంగీకరించి, వాటిని వెంటనే అమలు జరిపేందుకు వీలుగా ప్రధానమంత్రి తన మంత్రివర్గాన్ని పునర్నిర్మాణం చేసుకొని సంస్కరణల అనుష్ఠానికి ఉపక్రమించారు.

ఈ కొత్త మంత్రివర్గం ప్రమాణంచేసి అధికారాన్ని స్వీకరించి 24 గంటలైనా కాలేదు. జనరల్ నజీబ్ రాజకీయ నాయకులను అరెస్టుచేయడం ప్రారంభించారు. వీధులను సైనికశకటాలతో నింపి శాంతిభద్రతలను కాపాడుతూ మెహర్ పాషాను తొలగించి జనరల్ నజీబ్ ప్రధానమంత్రి పదవిని స్వీకరించారు. జనరల్ నజీబ్ మంత్రివర్గంలో ఆయన తప్ప మిగిలినవారందరూ సివిల్ అధికారులు. జనరల్ నజీబ్ తన సర్వసేనాధిపతి పదవిని వినియోగించుకున్న చర్యలను చూస్తే ఎవరు మంత్రులైనా ప్రభుత్వ అధికారం అంతా జనరల్ నజీబ్ వద్దనే ఉంటున్నట్లు స్పష్టమౌతుంది. సిరియాలో మాదిరే ఈజిప్టులో నూ సైనిక ప్రభుత్వం ఏర్పడింది.

క్రమంగా ఇతర ముస్లిం రాజ్యాలూ సిరియా, ఈజిప్ట్ మార్గాన్ని అనుసరించవచ్చును. పాకిస్తాన్‌లో పౌర ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కొందరు సైనికాధికారులు కుట్రపన్నారని ఇదివరలోనే ఆరోపించబడినది. ఈజిప్ట్‌లో జనరల్ నజీబ్ ఫరూక్ రాజుకు ఉద్వాసన చెప్తూవున్న సమయంలో పర్షియాలో పౌర ప్రతికూలంగా ప్రదర్శనలు ప్రారంభమైనవి.

వీటన్నిటివల్లా స్పష్టమౌతున్న విషయం ఒక్కటే. ఆర్థికంగానూ, సాంఘికంగానూ వెనుకబడివున్న దేశాల్లో నియంతృత్వ స్థాపనకు ఎక్కువ అవకాశాలున్నవనీ, ఆ అవకాశాలను ఉపయోగించుకొనడానికి కొన్నివర్గాలు సిద్ధంగా వున్నవని.

జనరల్ నజీబ్ ఫరూక్‌ను రాజ్యభ్రష్టుని చేసిన సందర్భంలో పౌర పరిపాలనా బాధ్యతను స్వీకరించే ఉద్దేశ్యం తమకు లేదని స్పష్టం చేశారు. ఏడునెలాలు నారు తెరవెనుకవుండే మెహర్‌పాషా మంత్రివర్గంద్వారా తమ కార్యక్రమాన్ని అమలు జరుపుతూ వచ్చారు. దేశంలోని రాజకీయ పక్షాల సమైక్యతకు అవకాశం లేకుండా చేశారు. పార్టీ నాయకులపట్ల పార్టీ సభ్యులకు అసంతృప్తి కలిగేటట్లు చేశారు. ఈ విధంగా దేశంలోని పౌర రాజకీయ శక్తులను బలహీనపరచి, తన సైనికబలంతో ప్రభుత్వాన్ని వశపర్చుకున్నారు. రాజకీయ పార్టీల మరమ్మతు బాధ్యతను జనరల్ నజీబ్ ఈజిప్ట్ ప్రజా సామాన్యానికే వదలివేసి వుండవలసింది. తమ కార్యక్రమం ద్వారా, తమ ప్రణాళికలద్వారా ప్రజావిశ్వాసాన్ని పొందలేని నాయకులు, పార్టీలు ఎంతోకాలం నిలబడలేవు.

జనరల్ నజీబ్ తన ఆశయాలన్నింటినీ రక్తపాతం లేకుండానే సాధించినప్పటికీ, ఆయన సంకల్పించిన సంస్కరణలు ఈజిప్ట్ ప్రజలకు సమ్మతమే అయినా, వీటిని సాధించడానికి ఆయన అనుసరిస్తున్న మార్గాలు ప్రజాస్వామికంలో విశ్వాసం నశింప చేయగలవు. కేవలం భూమి సంస్కరణలను అమలు జరపడానికి యింత హంగామా అనవసరం. భారత దేశంలో జమిందారీలు ఎలా రద్దయినవీ, సంస్థానాలు భారత సమాఖ్యలో ఎలా లీనమైపోయిందీ తెలుసుకుంటే శాసనం ద్వారానే ఈ భూమి సంస్కరణలను అమలుకు తీసుకురావీలవుతుందని జనరల్ నజీబ్ ఐనా అంగీకరించవలసి వస్తుంది. ఇంతవరకూ ఈజిప్ట్‌లో జరిగిన సంఘటనలను బట్టి జనరల్ నజీబ్ ఈ భూమి సంస్కరణల కార్యక్రమాన్ని ఒక సాధనగా ఉపయోగించుకుంటూ వున్నట్లు కన్పిస్తుంది. మధ్యప్రాచ్య ముస్లిం రాజ్యాలన్నింట్లోనూ సేనాధిపతులు అధికారాన్ని స్వీకరించడానికి ప్రయత్నాలు చేయడంబట్టి ఈ సంఘటనలు కేవలం ఆయా దేశాలకు మాత్రమే సంబంధించినవి కావని, అదేశాలకు మాత్రమే పరిమితమై ఉన్నవి కావని గ్రహించవలసివుంది. ఈ పరిణామాల ప్రాధాన్యం కాలక్రమేణాగాని వ్యక్తం గాకపోవచ్చును.

ప్రభుత్వ ఆర్థిక పారిశ్రామిక విధానం

ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ శ్రీరాం అభిప్రాయం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: పన్నులు ...

మొసాదిక్ వ్యాఖ్య

(1-వ పేజీ తరువాయి)

ఆంగ్లో - ఇరానియన్ కంపెనీ ఎన్నో అప్పులు చేసింది. వాటి నన్నింటిని అది చెల్లించాలి. అదీకాక ఈ అప్పులను చెల్లించటం విషయమై ఇంత ఆలస్యం చేసినందుకును ...

బ్రిటిష్ విమాన ప్రమాదం

విమానశాస్త్ర ప్రవీణుల విచారణ

జెకొస్లావాకియా విమానబలం

ఖోస్లా కమిటీ నివేదిక

ముఖ్య మంత్రి ప్రకటన

స్వామి సీతారాం కొత్త కార్యక్రమం

(1 వ పేజీ తరువాయి)

చోట సత్యాగ్రహాలు నిలిపినాని, లేక కూన్నునిగాని యీ పని సాగించవచ్చు.

నినాదాలు: ఆంధ్రరాష్ట్రం స్థాపించాలి. ఆంధ్ర గ్రామసీమలు, ... గానూ పరిశీలనాదికములు చేయాలి. ...

ప్రచారం

విశేషవిధులు

పోలీసుల మొరటుతనం

స్వామిసీతారాం విమర్శ

ఈజిప్టులో కొత్త మంత్రివర్గం ఏర్పాటు

[1 వ పేజీ తరువాయి]

వల్లనే అవినీతి మలిపే వేసుకోరినా, అందుకు నిరాకరించిన కొంతమంది వ్యక్తులను కూడా అరెస్టుచేయక తప్పదు. అని జనరల్ నజీబ్ ...

నాయకుల అరెస్టు

కొత్త మంత్రులు

భూమి సంస్కరణలకు సమ్మతి సేనే మంత్రివర్గంలో స్థానం

ట్యునీషియా సంస్కరణలు

శ్రీ స్వామి శివానందసరస్వతి జన్మదినోత్సవం

మధుర పట్టణాభివృద్ధి పథకాలు

గవర్నరు శ్రీ ప్రకాశ్ ప్రశంస

మధుర, సెప్టెంబరు 8: మధుర పట్టణాభివృద్ధి పథకాలు ప్రశస్తమైనవిగా వున్నాయి. మధురను చూచినప్పుడు మీనాక్షి జ్ఞాపకం వస్తున్నది. ...

జనాభాసమస్యను ధైర్యంగా పరిష్కరించాలి

గాంధి ఉపదేశాలను అనుసరించాలి

గవర్నర్ శ్రీ ప్రకాశ్ ఉద్బోధ

సన్‌యట్‌సేన్ మొదటిభార్య మరణము

"రాయపురం బీచ్‌లో దొరికిన 'తల' అలవందార్‌దే కావచ్చు"

అదృశ్యుడైన నగర వర్తకుని ఆఖరు ఘడియల గురించి ఇరువురి సాక్ష్యం

మదరాసు, సెప్టెంబరు 7: సెప్టెంబరు ఒకటో తేదీన రాయపురం బీచ్ ఒడ్డున కనబడిన మనిషి శిరస్సు గురించి జనరల్ ఆస్పత్రివద్ద జరిగిన పరిశీలనలో ఇది బలవన్మరణమునకు సంబంధించిన దేనని పంచాయతీదార్లు ఏకగ్రీవంగ నిర్ణయించారు.

ముత్తంమీద 12 మంది సాక్ష్యం తీసుకోబడింది. క్రైంబ్రాంచి ఇన్‌స్పెక్టరు శ్రీ రామనాథ అయ్యర్ శిరస్సు పరీక్ష చేశారు.

ఫౌంటెన్ పెన్నుల వ్యాపారం చేసే శ్రీ సి. అలవందార్ అనే వ్యక్తి అగస్టు 28 నుండి కనబడుటలేదని రిపోర్టు చేయబడింది. పరిశోధనలో పోలీసులు సెప్టెంబరు 1 తేదీన రాయపురం సముద్రపు ఒడ్డున శరీరము, కాళ్లు ...

'జర్నలిజం' ఆకర్షణ శక్తి

—(౦)—

కలకత్తా వృద్ధన్యాయవాది జ్ఞానపిపాస

కలకత్తా, సెప్టెంబరు 7: జ్ఞానసముపార్జనకు వయస్సుతో పని యేమి! కలకత్తాలో 50 ఏండ్లనుంచి న్యాయవాదిగా వున్న ఒక మహాశయుడు తన 71 వ ఏట కలకత్తా విశ్వవిద్యాలయంవారు ... కలకత్తా విశ్వవిద్యాలయానికిరప్పించింది. పాఠాలు ముగిసిన తరువాత ప్రొఫెసర్లు ఆ ముదువారికి చూపదగిన మర్యాదతో మాట్లాడుతూ వుంటారు.

ప్రాసంగులవాటి దోపిడీ కేసు

6 గురికి కఠినశిక్షలు, 13 గురి విడుదల

ఒంగోలు, సెప్టెంబరు 7: ఒంగోలు తాలూకా ప్రాసంగులపాడు గ్రామంలో ... 6 గురికి కఠినశిక్షలు విధిస్తూ, 13 మందిని విడుదలచేస్తూ తీర్పు చెప్పారు. ... నూదనగుంట హనుమంతయ్య (పబ్లిక్ ప్రాసిక్యూటరు) కేసు నడిపారు. ముద్దాయిల తరఫున కరవది పట్టాభిరామయ్య, కరవది వెంకటేశ్వర్లు, పెద్దిభొట్ల రామచంద్రరావుగారలు వాదించారు.

చేనేత పరిశ్రమ రక్షణ

కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలకు సమబాధ్యతవున్నదని ముఖ్యమంత్రి ప్రకటన

మద్రాసు, సెప్టెంబరు 8: "ఈ రాష్ట్రంలో గృహపరిశ్రమ ఆయిన చేనేత వారికి నిమిత్తం ధోవతులు, చీరెలు పూర్తిగా కేటాయించాలని నేను చెప్పినదాన్ని మద్రాసులో ఉన్న కొద్దికాలంలో భారత ప్రభుత్వ పరిశ్రమల మంత్రి బహిరంగంగా విమర్శించినట్లు ... అంకెలు తప్పులని నాభయం. అయితే అనాదంపై ఏదీ నిలవదు. మిల్లులో నూలు ఉత్పత్తి సాలుకు 400 కోట్ల గజాలు. చేనేతబట్ట ఉత్పత్తి 200 కోట్ల గజాలు. చేనేత ఉత్పత్తి పూర్తిగా ధోవతులూ, చీరెలు, మిల్లు ఉత్పత్తిలో సగమైనా ధోవతులూ, చీరెలూ లేవు. ...

తంజావూరు కౌలుదార్ల రక్షణ ఆర్డినెన్సు

విమర్శలకు ముఖ్యమంత్రి జవాబు

కరువుపనులు ఆపబోమని రాజాజీ హామీ

మదరాసు, సెప్టెంబరు 8: "ఎవరినీ భయపెట్టకుండా సంఘస్థితిలో తగిన మార్పులు తీసుకొని రావటంలోనే వివేకమున్నది. అదే సత్పరిపాలకులవిధి. సమాజస్థిరత్వము అంటే మార్పులు వుండకూడదని కాదు. అపరిపూర్ణమైన ప్రపంచములో అవ్యవస్థ వచ్చే మార్పులే దానికి రక్ష. స్థిరత్వము వుండాలంటే మార్పులు వుండాలి. వాట్లకు బుద్ధిపూర్వకంగా ... అని శ్రీ రాజగోపాలాచారి అన్నారు. ...

... మామూలుగ జరుగుతోంది. మొత్తముమీద రాయలసీమ ఇతర క్షామ ప్రాంతాలలో ఆగస్టు 20 తేదీ వరకు అప్పుల క్రింద రు 2½ కోట్లు పంపిణీ అయింది. 2138 గంజి కేంద్రాలలో అశక్తులు, పిల్లలు మొదలయిన వారికి గంజి ప్రదానం జరుగుతోంది. బావుల నిర్మాణం నిమిత్తం (సైనికులు త్రవ్వినవిగాక) రు 2 లక్షలు ఖర్చు అయింది. షుమారు 40 లారీలు, టాంకర్లు క్షామ ప్రాంతాల్లో మంచినీటి సప్లయిలో పని చేస్తున్నాయి. ఈ ప్రాంతాల్లో స్టేషనులలో మంచినీరు సప్లయి ఏర్పాటు చేసినందుకు రైల్వే అధికార్లకు కృతజ్ఞత తెలుపుతున్నాను. కొన్ని పత్రికలు ఆకలి మరణముల వార్తలను ప్రకటిస్తున్నాయి. విచారణవల్ల అవన్నీ అబద్ధాలని తెలిసింది. కడపజిల్లానుండి తుంగభద్రకు వలస వెళ్లిన 13 గురు అన్నంలేక చచ్చారని ప్రకటించబడింది. విచారించగ వారు ...

తెలిసింది. రిపోర్టు చేయబడిన కేసులన్నింటినీ పరిశీలిస్తున్నాము. కాని అన్నీ అబద్ధపు కేసులుగ తేలుతున్నాయి.

వానలు రాయలసీమలో పడనందున మరి ప్రభుత్వం ఏమి చేస్తుందని అడగ్గా సహాయ కార్యాలను అపుచేయడానికి సాధ్యపడదని అన్నారు.

గంజి కేంద్రాలను తగ్గించారా అనే ప్రశ్నకు అవన్నీ అబద్ధపు వార్తలన్నారు.

వృత్తి కళాశాలల్లో ప్రవేశం

మదరాసు, సెప్టెంబరు 8: మెడికల్ కాలేజి, ఇంజనీరింగ్ కళాశాలల్లో వెనుకబడిన జాతులవారికి సామర్థ్యం బట్టి ఎంచే స్థానములనుండి న్యాయంగ రావలసిన స్థానములు రావటం లేదని విమర్శించబడిందనీ అయితే ఈ సంవత్సరం ఇంజనీరింగ్ కళాశాలలో ...

'దొంగనిల్వలు ఎక్కడో చెప్తే, చర్య తీసుకుంటాం'

— రాజాజీ

ధాన్యం ధరలు

తాలూకాబోర్డుల పునరుద్ధరణ

జీవనివారణకు కృషి

పుంగనూరు తాలూకా రైతు సత్యాగ్రహం

కరువు నివారణ పనులు కల్పించాలని విజ్ఞప్తి

మదనపల్లె, సెప్టెంబరు 7: కరువు నివారణ పనులు ఎక్కువగా కల్పించాలని, ఋణాలు ధారాళంగా యిప్పించాలని కోరుతూ, సత్యాగ్రహులు, యివాళకూడా తాలూకా ఆఫీసు హాలులో తిష్ఠవేశారు. ఈ సత్యాగ్రహం ప్రారంభమై యివాళ రెండవ రోజు. బయిటికి వెళ్లిపోవలసిందిగా, అధికారులు సత్యాగ్రహులను కోరారు. కాని వారు నిరాకరించినందున, బయటకు గెంటించివేశారు. ఎవరూ లోపలికిరా వీలులేకుండా గేటువద్ద కాపలా పెట్టించారు. జిల్లాలో పర్యటిస్తున్న రీజనల్ డైరక్టరుకు సత్యాగ్రహులు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు. సత్యాగ్రహుల యిబ్బందులను పరిశీలించెదమని ఆయన హామీ యిచ్చారు.

కొలంబియాలో అల్లర్లు

బోగోటా (కొలంబియా), సెప్టెంబరు ...

కాశ్మీరు రాజ్యాధిపత్యాన్ని యువరాజు అంగీకరించే సమస్య

అభిప్రాయం వెల్లడించదగిన సమయం రాలేదని డోగ్రా

శ్రీనగర్, సెప్టెంబర్ 7: కాశ్మీరు రాజ్యాధిపత్యమును యువరాజు కరణ్ సింగ్ అంగీకరించవేమా ? లేక మానవమా అనే విశేషముపై విడిగా నిశ్చితాభిప్రాయం వెల్లడించదగిన సమయం యింకా రాలేదని గతినారం ప్రారంభంనుంచీ యువరాజు కరణ్ సింగ్‌తో సంభాషణలు జరుపుతున్న జమ్మూ ప్రజాపరిషత్ నాయకుడు పండిత ప్రేమ్‌నాథ్ డోగ్రా, నేడు ప్రకటించారు. సంస్థాన విక్యమును, యావద్భారత శ్రేయము, అంతర్జాతీయ పరిస్థితి మున్నగు విశాలతర సమస్యల విషయమై యువరాజు తెలిపిన అభిప్రాయములను గూర్చి ప్రజాపరిషత్ శ్రద్ధగా ఆలోచించింది. కాశ్మీరు రాజ్యాంగపరిషత్ నిర్ణయాల సందర్భమున భారత ప్రభుత్వంతో ఆలోచించాలని రాయబార వర్గంవారు తలుస్తున్నారు. మహారాజు సింహాసన త్యాగము, రాజప్రముఖుడయిన అతని రాజీనామా ఉపసంహారణ విషయమై భారతప్రభుత్వం నిర్ణయం చేసేవరకు కాశ్మీరు నూతన ... యం తెలుప వీలులేదు. యువరాజును కలుసుకునే మొదటి అవకాశం పరిషత్తుకు కలిగినందువల్ల కాశ్మీరు భారతదేశంలో చేరడము, కాశ్మీరు రాజ్యాంగపరిషత్తు నిర్ణయాలు, ప్రత్యేక పతాక మున్నగు విషయాలను గూర్చి పరిషత్తు వారి అభిప్రాయాలను యువరాజుకు తెలియజేశాము. అని డోగ్రాగారు అ...

నెల్లూరు మునిసిపల్ ఎన్నికలు

32 స్థానాలకు 150 మంది పోటీ

నెల్లూరు, సెప్టెంబరు 8: నెల్లూరు మునిసిపల్ కౌన్సిలు ఎన్నికలలో 32 స్థానాలకు మొత్తం 150 మంది అభ్యర్థులు 250 నామినేషను పత్రాలు దాఖలు చేసియున్నారు. యు. డి. యఫ్..వారును కొందరు కాంగ్రెసు వాదులు స్వతంత్రులుగను రేబాల లక్ష్మీనరసారెడ్డి పార్టీవారును ప్రతిస్థానమూ పోటీ చేస్తున్నారు.

నెల్లూరుజిల్లా, కోవ్వూరుతాలూకా కోడవలూరు చెరువులో రాజకీయ బాధితులకిచ్చిన భూములలో హరిజనులు ప్రవేశించి నాటువేశారు. కోవ్వూరు తహసీల్దారు వారిమీద 144 సెక్షను జారీ చేసినారు. రాజకీయ బాధితులు పోలీసుల సహాయంతో తమ భూములనుండి తిరిగి హరిజనులను తొలగింపచేశారు.

మేజర్ జనరల్ ఇంటిలో దొంగతనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: సైనికదళాధిపతి మేజర్ జనరల్ థోరట్ ఇంటిలో ...

మైసూరులో మంచినీటివసతులు

బెంగుళూరు, సెప్టెంబరు 7: ప్రజల వద్ద ఋణంచేసి రాష్ట్రంలో మంచినీటి వసతులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిశ్చయించిందనీ, తమ ఈ కార్యక్రమాన్ని గురించిన వివరాలు అక్టోబరు సమావేశంలో శాసనసభలో వెల్లడించబడగలవనీ, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్యగారు ఈ వేళ తెలియజేశారు.

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 8.

బంగారు-వెండి వేలమధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డుబొమ్మ సెల్సుబంగారు ... రు. 62.12.0 పెట్లుబంగారు తులం 93.0.0 మూస బంగారు 92.0.0 పీసువెండి తులం 100.కి (రెడీ) 165.0.0 వెండితులం1-కి 1.11.0.

వేరుశనగ: (531 కా 1-కి ఎక్సుశోప్తా గిడ్డంగుల మెషీన్-పేర్చుటాక్సుతో సహా)

పెదనడుకు	రు.	157-0-0
"కదిరి"	రు.	160-0-0

వేరుశనగనూనె ఎక్సుపెల్లర్ లిలో 3% (500కా.) రెడీ రు.చిల్లరధర 312-315

కొంకాయ నూనె (37½ వీసెలు గల)

అంబుమార్కు	రు.	29-4-9
ఎం ఎన్. (బ్రాండ్ డబ్బా)	రు.	29-4-9
ఏ ఎస్. ఆర్. బ్రాండు	రు.	29-0-9
ఎన్. ,,	రు.	28-12-9
ఎ. ,,	రు.	28-12-9

ఆముదం

500 వీసెలు గల బారువ ఒకటికి

తిరువత్తూర్"	రు	360-0-0
వరసారావుపేట"		స్టాకులేదు

పంచదార

పుగలూర్	రు.	88-5-5
పామర్‌కోట	రు.	89-4-0
ప్యారి	రు.	87-2-10
కిర్లంపూడి	రు	89-0-0
తియ్యూరు	రు	89-0-0

హైదరాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా బుచ్చయ్యగారి వంకపేటం)

హైదరాబాద్, సెప్టంబరు 8:

బంగారం తు 1-కి	106-0-0
వెండి 100 తు	184-8-0
పసుపు పల్లా	35-38
పెసలు	59-0-0-60-6-0
కందులు	52-0-0, 59-0-0
మినుములు	63 0-0-65-0-0
లంకలు	55-0-0-58-0-0
ఉలవలు	38-0-0-39
కందిపప్పు పెదది	76-78
కందిపప్పు చిన్నది	73-76
పెసరపప్పు	85-8 0 86
మినపపప్పు	94-95
వేరుశెనగపప్పు	86- 86-8-0
ఆముదాలు	69 70-8-0
చింతపండు	62 80-0-0
మిర్చి	65-0-0, 110-0-0
కుసుములు	51-0-0 63-0-0
ధనియలు	11-12-0-12-8-0
అవాలు	14-0-0-12-8-0
ఉల్లిగడ్డలు	23-0-0 25-8-0
నువ్వులు	88-100-0-0

మురళి క్రాసువర్డ్సు పోటీ నెం 22 సీదా ఆన్సరు

1 1 1 1 1 1 2 2 1 2 2 1 2

మ- 24 వ పోటీ ముగింపు తేదీ 22 9 52 ఉచిత కూపనుకు వేదే కార్డు వ్రాయండి

మురళి క్రాసువర్డ్సు

పలమనేరు. చిత్తూరు (జిల్లా)

అమెరికన్ సారస్వత వ్యాసంగాలలో తెలుగుకు స్థానం

వాషింగ్టన్, సెప్టెంబరు 8: ...

మద్రాసు కార్పొరేషన్ - ఎన్నికలు

సక్రమమైన నామినేషన్ల జాబితా

వరుస నం	అభ్యర్థుల పేర్లు	అభ్యర్థులు పురుషుడు లేక స్త్రీ	అభ్యర్థుల కులము	అభ్యర్థుల అడ్రసు	అభ్యర్థులకు కేటాయించిన ప్రత్యేక చిహ్నములు
(1)	(2)	(3)	(4)	(5)	(6)
	డివిజన్ నెం 1 (కొత్త చాకలిపేట)				
1	డాల్లస్	పురుషుడు	ఇండియన్ క్రిస్టియన్	828, తిరువత్తియూరు హైరోడ్డు	పడవ
2	జయరామన్, ఎ వి	పురుషుడు	హిందువు	25, కార్పొరేషన్ క్వార్టర్సు, సెంయమ్మన్ కోయిల్ వీధి, తండయార్పేట	నుయ్యి పళ్ళెము, గిలక యేర్పాటుతో
3	పద్మావతి	స్త్రీ	హిందువు	109, సంజీవరాయన్ కోయిల్ వీధి, చాకలిపేట	పులి
4	పార్థసారథినాయకర్, వి	పురుషుడు	హిందువు	111 సోలయప్పన్ వీధి	విల్లు & అంబు
5	లింగరాజ్	పురుషుడు	హిందువు	26, గౌస్ మొహిద్దీన్ [illegible] రోడ్డు, [illegible]	ఒక ఎద్దు
6	వీరమణి	పురుషుడు	హిందువు	11, బాల అరుణాచల చెట్టివీధి, పాతచాకలిపేట	గొడుగు
	డివిజన్ నెం 3 [శింగారతోట్టం]				
1	అన్నామలై [illegible]	పురుషుడు	హిందువు	5, మాడాస్వామినాయకన్ వీధి, చాకలిపేట	గొడుగు
2	గణేశ	పురుషుడు	హిందువు	87, రామనాయకన్ వీధి, రాయపురం	మోటారుకారు
3	లక్ష్మణస్వామి, యం	పురుషుడు	హిందువు	77, రామనాయకన్ వీధి, రాయపురం	కూజా
4	లింగేశన్, ఎ యం	పురుషుడు	హిందువు	89, కుంబాలమ్మన్ కోయిల్ వీధి, తండయార్పేట	ఒక ఎద్దు
5	పాంప్యన్	పురుషుడు	హిందువు	55, ఆదంసాహెబ్ వీధి, రాయపురం	కుర్చీ
6	సంబంధమూర్తి, యన వి	పురుషుడు	హిందువు	170, మన్నార్ స్వామి గుడివీధి, రాయపురం	నుయ్యి పళ్ళెము, గిలక యేర్పాటుతో
7	సుందరమూర్తి	పురుషుడు	హిందువు	2/39, ఆండియప్ప మొదలి వీధి	పులి
8	త్యాగరాజన్	పురుషుడు	నిమ్న జాతి	95, తోప్పై మొదలి వీధి, రాయపురం	పుష్పము
	డివిజన్ నెం 4 [సంజీవిరాయన్ పేట]				
1	కణ్ణాబిరాన్	పురుషుడు	హిందువు	112, సోలయప్పన్ వీధి	పులి
2	నటరాజన్	పురుషుడు	హిందువు	2/89, సంజీవిరాయన్ గుడివీధి	గుర్రము
3	[illegible]స్వామి, టి	పురుషుడు	హిందువు	81, గొల్లవారి అగ్రహారం రోడ్డు	ఒంటె
4	సుందరమూర్తిచెట్టియార్	పురుషుడు	హిందువు	85, పేరంబాల చెట్టివీధి, పాతచాకలిపేట	ఒక ఎద్దు
	డివిజన్ నెం 5 [కొరుక్కుపేట]				
1	అప్పారావు, డి (డాక్టర్)	పురుషుడు	హిందువు	6, మేయర్ బాబుదేవ్ వీధి, పాతచాకలిపేట.	గుర్రము
2	ఆదికేశవులునాయకర్, ఎ యం	పురుషుడు	హిందువు	1, ఈగప్పనాయకన్ వీధి	ఒక ఎద్దు
3	ద్రావిడమణి	పురుషుడు	హిందువు	71, పేరంబాల చెట్టివీధి, చాకలిపేట	కుర్చీ
4	జీవరత్నం, పి బి	పురుషుడు	నిమ్న జాతి	10/కె 1, వ[illegible]నారాయణపురం, చాకలిపేట	గొడుగు
5	కరుప్పన్, ఎ	పురుషుడు	నిమ్న జాతి	6, కృష్ణప్ప చెట్టివీధి, చింతాద్రిపేట	పులి
6	మునవాలన్	పురుషుడు	నిమ్న జాతి	85, జనిస్ రోడ్డు సైదాపేట	విల్లు & అంబు
7	పరశురామ మొదలియార్, స వి	పురుషుడు	హిందువు	2, ఆరుముగ మొదలివీధి	మోటారుకారు
8	విశ్వలింగం, క	పురుషుడు	నిమ్న జాతి	10, అమ్మయప్ప మొదలి వీధి	పుష్పము
	డివిజన్ నెం 6 [వ్యాసార్పాడి]				
1.	దామోదర నాయుడు	పురుషుడు	హిందువు	40, పటేల్ రోడ్డు, పెరంబూరు	ఒక ఎద్దు
2.	కుప్పుస్వామి	పురుషుడు	నిమ్న జాతి	6, అబ్బు మేస్త్రీ వీధి	గొడుగు
3.	సంపత్	పురుషుడు	నిమ్న జాతి	2/0, గణేశపురం, లేబర్ క్వార్టర్సు	సైకిలు
4.	వేలాయుధం, ఎ యస్.	పురుషుడు	నిమ్న జాతి	8, వెంకటేశ పెరుమాళ్ గుడివీధి, మే[illegible]పురం	పుష్పము
	డివిజన్ నెం 7 (బేసిన్ బ్రిడ్జి)				
1	రాజలింగం	పురుషుడు	నిమ్న జాతి	13/14, పెరియపాలయత్తమ్మన్ గుడివీధి, మూలకొత్తలం, చాకలిపేట	రెండాకులుగల రెమ్మ
2	రత్నం	పురుషుడు	నిమ్న జాతి	7, స్టాన్లీ నగరం	పులి
3	సంబంగంపిళ్లై	పురుషుడు	హిందువు	23, రంగపిళ్లై గార్డెన్ వీధి	ఒక ఎద్దు
	డివిజన్ నెం 8 (పెద్దునాయకన్ పేట)				
1	అనంతరామన్, యం	పురుషుడు	హిందువు	29, నంబులయ్యర్ వీధి	ఒంటె
2	బాలసుందరం, ఎ ఆర్	పురుషుడు	హిందువు	28, ముత్తుకిరమన్ వీధి,	తాటిచెట్టు
3	ర మహాన్	పురుషుడు	హిందువు	7, సరవణ మొదలి వీధి	ఒక ఎద్దు
	డివిజన్ నెం 9 (ఏడు బావులు)				
1	దాదా, యం ఏ	పురుషుడు	ముస్లిం	20, సెంట్ జేవియర్ వీధి	నుయ్యి-పళ్ళెము, గిలక యేర్పాటుతో
2	దామోదరముదలియార్.	పురుషుడు	హిందువు	10 వరదయ్యర్ వీధి	పక్షి (పిచ్చుక)
3	గోవిందరాజ[illegible]పిళ్లై	పురుషుడు	నిమ్న జాతి	నెం. 24, అప్పాస్వామి మొదలివీధి	మోటారుకారు
4	కమలనాథన్, ఎ	పురుషుడు	హిందువు	1/38, [illegible] వీధి	కూజా
5	కన్నన్	పురుషుడు	నిమ్న జాతి	30, [illegible] గుడివీధి	ఒంటె
6	లిస్బో థామస్	పురుషుడు	క్రిస్టియన్	గుమాస్తా, [illegible] డిపార్టుమెంటు, బిన్నీ అండ్ కంపెనీ (యం) లిమిటెడ్	పుష్పము
7	మునుస్వామి	పురుషుడు	హిందువు	301, టంకసాల వీధి	పులి
8	ఉమాపతి, జి	పురుషుడు	హిందువు	4/32, తాతా ముత్తియప్పన్ వీధి	ఒక ఎద్దు
	డివిజన్ నెం 10 (అమ్మన్ కోయిల్)				
1	బాలసుందరం	పురుషుడు	నిమ్న జాతి	6, పోర్చుగీస్ చర్చి వీధి మొదటిసందు	గొడుగు
2	వెంకటేశ్వర యన్	పురుషుడు	హిందువు	16, పొన్నియమ్మన్ గుడివీధి	కుర్చీ
3	రామస్వామి చెట్టియార్, టి	పురుషుడు	హిందువు	6/79 [illegible] వీధి	ఒంటె
4	శేషాచలం, ఎ ఎం.	పురుషుడు	హిందువు	83, తైయప్ప మొదలి వీధి	పులి
	డివిజన్ నెం 11 (ముత్యాలపేట)				
1	కుప్పుస్వామి [illegible]	పురుషుడు	హిందువు	66, కోరల్ మర్చంట్ వీధి	తాళము & చెవి
2	కుప్పుస్వామిచెట్టియార్, ఆర్.	పురుషుడు	హిందువు	56, నైనప్పన్ వీధి, మన్నడి	పుష్పము
3	సరస్వతి	స్త్రీ	హిందువు	211, గోవిందప్పనాయకన్ వీధి	మందపాటి నల్లని సున్నలో ఒక ఎద్దు
4	శ్రీనివాసన్, కె యస్	పురుషుడు	హిందువు	83 సెంకలనీర్ పిళ్లారి గుడివీధి, మన్నడి	ఒక ఎద్దు
5	[illegible] యస్ ఎ	స్త్రీ	హిందువు	28, వరసిద్ధి వినాయకర్ గుడివీధి, [illegible], తీర్వాంపేట	మందపాటి నల్లని సున్నలో పులి
6	వీర[illegible], ఎ	పురుషుడు	హిందువు	91/93, సెంకలనీర్ పిళ్లారి గుడివీధి, మన్నడి	పులి
	డివిజన్ నెం 13 (కపాలేశ్వరన్)				
1	రామనాథయ్యర్, వి ఆర్	పురుషుడు	హిందువు	360/361, నేతాజి సుభాస్ చంద్రబోసురోడ్డు	ఒక ఎద్దు
2	[illegible]స్వామి, వి జి	పురుషుడు	హిందువు	10, వెంకటాచల మొదలిసందు, పార్కుటౌన్	తాటిచెట్టు
	డివిజన్ నెం 15 (సౌకార్ పేట)				
1	[illegible]	పురుషుడు	హిందువు	24, [illegible] ముత్తయ మొదలి వీధి	తాటిచెట్టు
2	[illegible]స్వామి, డాక్టర్ [illegible]	పురుషుడు	హిందువు	19, ఆదియప్ప నాయకన్ వీధి	ఒక ఎద్దు
	డివిజన్ నెం 16 (ట్రివేలియన్ బేసిన్)				
1	[illegible]	పురుషుడు	నిమ్న జాతి	76, అన్నాపిళ్లై వీధి	మోటారుకారు
2	[illegible]రాయనాయకర్ వి కె	పురుషుడు	హిందువు	2/14, పెరుమాళ్ [illegible] తోట వీధి, [illegible]	ఒక [illegible]
3	[illegible]	పురుషుడు	హిందువు	10 [illegible] తోట వీధి	[illegible]
4	[illegible]	స్త్రీ	హిందువు	51 కందప్పన్ [illegible]	తాళము & చెవి
5	[illegible]	పురుషుడు	హిందువు	4 వి, [illegible]	కుర్చీ
6	[illegible] మొదలియార్	పురుషుడు	హిందువు	67, [illegible] వీధి	పుష్పము
7	[illegible]	పురుషుడు	హిందువు	10, [illegible], 5 వ సందు	తాటిచెట్టు
	డివిజన్ నెం 17 (చూలై)				
1	[illegible]	పురుషుడు	హిందువు	21 [illegible]	పుష్పము
2	[illegible]	స్త్రీ	హిందువు	1, [illegible]	మందపాటి నల్లని సున్నలో ఒక ఎద్దు
[illegible]	[illegible] యం	పురుషుడు	హిందువు	[illegible]	మోటారుకారు
[illegible]	[illegible]	పురుషుడు	హిందువు	1 [illegible]	సైకిలు
[illegible]	[illegible], కె	పురుషుడు	హిందువు	[illegible]	పడవ
6	[illegible]	స్త్రీ	హిందువు	18, [illegible]	కుర్చీ
7	[illegible], ఎ	పురుషుడు	హిందువు	[illegible]	తాటిచెట్టు
8	[illegible]	పురుషుడు	హిందువు	68/69, [illegible]	ఒక ఎద్దు

వరుస నం	అభ్యర్థుల పేర్లు	అభ్యర్థులు పురుషుడు లేక స్త్రీ	అభ్యర్థుల కులము	అభ్యర్థుల అడ్రసు	అభ్యర్థులకు కేటాయించిన ప్రత్యేక చిహ్నములు
(1)	(2)	(3)	(4)	(5)	(6)
	డివిజన్ నెం 18 [పులియాంతోపు]				
1	అబూబుహమ్మద్ సలేహ్ [illegible]	పురుషుడు	ముస్లిం	12, నారాయణస్వామి నాయకన్ వీధి	గొడుగు
2	ఆదిమూలం	పురుషుడు	నిమ్న జాతి	38, కన్నాబిరాన్ గుడివీధి, పెరంబూరు	రెండాకులుగల రెమ్మ
3	చిత్రవేలు	పురుషుడు	నిమ్న జాతి	5, బైరవర్ రోడ్డు, [illegible]పురం	మోటారుకారు
4	దురైకణ్ణన్	పురుషుడు	నిమ్న జాతి		తాళము & చెవి
5	ఎలుమలై యం వి	పురుషుడు	హిందువు	67, డి మెల్లోస్ రోడ్డు	సైకిలు
6	గోవిందరాజన్	పురుషుడు	హిందువు	16, పార్థసారథి నాయుడు వీధి	పుష్పము
7	నిత్యానందం, పి టి.	పురుషుడు	నిమ్న జాతి	15, నారాయణస్వామి నాయకన్ వీధి	ఒక ఎద్దు
8	రాజగోపాల్	పురుషుడు	నిమ్న జాతి	3, సుందర మొదలివీధి, వ్యాసర్పాడి	మందపాటి నల్లని సున్నలో సైకిలు
	డివిజన్ నెం 19 [పెరంబూర్ బారక్సు]				
1	ఆదికేశవులు, ఎం	పురుషుడు	హిందువు	27, వన్నియర్ వీధి, [illegible]	ఒక ఎద్దు
2	[illegible]వల్లిలు, కె వి	పురుషుడు	నిమ్న జాతి	ఎలెక్ట్రిషియన్ బి అండ్ సి మిల్సు	కుర్చీ
3	పక్కిరిసామిపిళ్లై	పురుషుడు	హిందువు	19, డికాస్టర్ రోడ్డు	సైకిలు
4	రామచంద్రన్	పురుషుడు	నిమ్న జాతి	5/6 గోవింద వీధి, అరుంధతీయపురం	గొడుగు
5	సోమసుందరం	పురుషుడు	నిమ్న జాతి	31, కొల్లాయి మేస్త్రీ గార్డెన్, చూలై	మందపాటి నల్లని సున్నలో సైకిలు
6	శ్రీరాములు, [illegible] ఆర్	పురుషుడు	నిమ్న జాతి	16-బి, వీరరాఘవన్ వీధి	మందపాటి నల్లని సున్నలో ఒక ఎ.
	డివిజన్ నెం 20 [సెంబియం]				
1	భాష్యంరెడ్డి	పురుషుడు	హిందువు	44, సుందరరాజ పెరుమాళ్ గుడివీధి	ఒక ఎద్దు
2	చాముండీశ్వరన్	పురుషుడు	నిమ్న జాతి	71, సోమసుందర వినాయగర్ గుడివీధి	సైకిలు
3	గురునాథన్, ఎం	పురుషుడు	నిమ్న జాతి	41, వేణుగోపాలస్వామి గుడివీధి, పెరంబూరు	మందపాటి నల్లని సున్నలో పులి
4	కాంచి మణి ముదలియార్	పురుషుడు	హిందువు	14-, కోరల్ మర్చంట్ వీధి	పులి
5	లక్ష్మ[illegible]రెడ్డి	పురుషుడు	నిమ్న జాతి	36/1, సోమరామసామిచెట్టివీధి	గొడుగు
6	మునుస్వామి	పురుషుడు	నిమ్న జాతి	30, బల్లార్డ్ వీధి	మందపాటి నల్లని సున్నలో [illegible]
7	రాముసామి	పురుషుడు	హిందువు	21 రంగశాయి నాయుడు వీధి	మోటారుకారు
	డివిజన్ నెం 21 [అయనావరం]				
1	భక్తవత్సలం, బి ఇ	పురుషుడు	హిందువు		పులి
2	లోకనాథన్	పురుషుడు	హిందువు	17, కొన్నూర్ హైరోడ్డు	ఒక ఎద్దు
3	మణి	పురుషుడు	హిందువు	కాషియర్, శ్రీ సత్యనారాయణ రైస్ మిల్సు, విల్లివాక్కం	గుర్రము
	డివిజన్ నెం 22 [కీల్పాక్]				
1	బాలసుబ్రహ్మణ్యం, ఎం	పురుషుడు	హిందువు	9, వాసు వీధి	పులి
2	[illegible]రెడ్డి, ఎం బి	పురుషుడు	హిందువు	8, లక్ష్మీటాకీస్ రోడ్డు	ఒక ఎద్దు
3.	చెల్లమయ్య నాయుడు	పురుషుడు	హిందువు	11/1, గార్డెన్ రోడ్డు	పుష్పము
	డివిజన్ నెం 24 [కొనపేట]				
1	ఆంథోనిపిళ్లై, ఎస్ సి సి	పురుషుడు	క్రిస్టియన్	5, పోలైయమ్మన్ గుడివీధి, పురశైవాకం.	సైకిలు
2	జైవశిగామణి	పురుషుడు	హిందువు	14, వేదవినాయగర్ రోడ్డు, చూలై	పుష్పము
3	కల్యాణసుందరం, పి సి	పురుషుడు	హిందువు	31 [illegible] వీధి	ఒక ఎద్దు
	డివిజన్ నెం 25 [వేపేరి]				
1	అప్పాదురై, ఎం ఆర్	పురుషుడు	హిందువు	27, ముత్యాలుచెట్టివీధి, పురశైవాకం	గొడుగు
2	[illegible], ఆర్	స్త్రీ	హిందువు	63, డా॥ అళగప్ప చెట్టియార్ రోడ్డు	ఒక ఎద్దు
3	తులసింగం, కె	పురుషుడు	హిందువు	24-ఎ, సరవణ పెరుమాళ్ మొదలివీధి, [illegible]	పుష్పము
	డివిజన్ నెం 27 (ఎడపాలయం)				
1	నమశ్శివాయ భారతి	పురుషుడు	హిందువు	36, ఇరుశప్పన్ వీధి	ఒక ఎద్దు
1	రజనీకాంత్ మెహతా	పురుషుడు	హిందువు	172, నేతాజీ సుభాష్ చంద్రబోస్ రోడ్డు	ఒంటె
3	రామలింగంచెట్టి, ఎ	పురుషుడు	హిందువు	12, ఎలకాండప్పన్ వీధి	పుష్పము
4	శంకర్ టాకర్	పురుషుడు	హిందువు	35/36, పొన్నప్పచెట్టి వీధి	తాళము & చెవి
	డివిజన్ నెం 28 (పార్కుటౌన్)				
1	భాష్యంచెట్టి, పి ఎస్	పురుషుడు	హిందువు	74, నారాయణ మొదలివీధి	విల్లు & అంబు
2	[illegible]చెట్టి, పి [illegible]	పురుషుడు	హిందువు	78, [illegible]సప్ప చెట్టివీధి	ఒక ఎద్దు
3	రాజమాణిక్యంచెట్టి, ఓ	పురుషుడు	హిందువు	43, రఘునాయకులు వీధి	పుష్పము
	డివిజన్ నెం 29 (సేయక్ పార్కు)				
1	బాలసుందర్ నాయకర్, ఎ సి	పురుషుడు	హిందువు	58, కలవచెట్టివీధి, చింతాద్రిపేట	తాళము & చెవి
2	బిరతువాన్	పురుషుడు	హిందువు	102, స్వామి నాయకన్ వీధి	పులి
3	దేవదాస్, డి డి	పురుషుడు	ఇండియన్ క్రిస్టియన్	114/1, సింగన్న చెట్టివీధి	పుష్పము
4	మూర్తి, బి వి	పురుషుడు	నిమ్న జాతి		గుర్రము
5	విశ్వనాథన్, సి జి	పురుషుడు	హిందువు	17, నారో[illegible]వీధి, చెట్‌పట్	ఒక ఎద్దు
	డివిజన్ నెం 30 [చింతాద్రిపేట]				
1	కుంవర్ ప్రసాద్‌లాల్, ఎం	పురుషుడు	హిందువు	20, కలవచెట్టివీధి	పుష్పము
2	పొన్నురంగం, కె	పురుషుడు	నిమ్న జాతి	22/13, [illegible] వీధి	పులి
3	తిరువంగడంపిళ్లై, ఎ వి	పురుషుడు	హిందువు	58, స్వామి పండారం వీధి	ఒక ఎద్దు
	డివిజన్ నెం 31 [కోమలేశ్వరన్ పేట]				
1	కుప్పుస్వామి	పురుషుడు	హిందువు	20, నాగప్ప మొదలి వీధి	మోటారుకారు
2	[illegible], వి పి ఎస్	పురుషుడు	హిందువు	64, లాంగ్సు గార్డెన్ రోడ్	కుర్చీ
3	నవనీతం, ఎం కె	పురుషుడు	హిందువు	22, కంజీవరం సచ్చియప్ప మొదలి వీధి	ఒక ఎద్దు
4	సంపత్తు, కె ఎస్	పురుషుడు	హిందువు	1/7, నాగప్ప మొదలి వీధి	పులి
5	తిరువేంగడం	పురుషుడు	హిందువు	75, హారిస్ రోడ్డు	గొడుగు
6	వేణుగోపాలరావు, టి	పురుషుడు	హిందువు	47, హారిస్ రోడ్డు	పుష్పము
	డివిజన్ నెం 32 (ఎగ్మూరు)				
1	రామనాథ అయ్యర్, యన్	పురుషుడు	హిందువు	2, సెట్ కాలొని, [illegible] వీధి	
	డివిజన్ నెం 33 (వెయ్యిదీపాలు)				
1	అబ్దుల్ ఖాదిర్, టి ఎ	పురుషుడు	ముస్లిం	6, గ్రీమ్సు రోడ్డు	కూజా
2	అంగన్, ఆర్	పురుషుడు	నిమ్న జాతి	8 [illegible] అప్పాస్ అలీ ఖాన్ మొదటి వీధి	పుష్పము
3	ధనపాల్, యస్	పురుషుడు	నిమ్న జాతి	16, [illegible] వీధి, 2 వ సందు, [illegible] గార్డెన్స్	ఒంటె
4	కృష్ణన్, టి	పురుషుడు	హిందువు	4, అజీజ్ ముల్క్ 3 వ వీధి	తాళము & చెవి
5	లక్ష్మీపతి, టి ఎన్	పురుషుడు	హిందువు	34, అజీజ్ ముల్క్ 2 వ వీధి	గొడుగు
6	మాణిక్యవాసగం, కె	పురుషుడు	నిమ్న జాతి	2, 11 వ వీధి, మంగళాపురం, చెట్‌పట్.	పులి
7	మునుస్వామి, ఆర్	పురుషుడు	నిమ్న జాతి	[illegible]	పడవ
8	రామ్, యస్	పురుషుడు	హిందువు	2, [illegible] 2 వ [illegible]	పక్షి (పిచ్చుక)
9	రాఫెల్ దాస్ రామచంద్రన్	పురుషుడు	నిమ్న జాతి	5, [illegible]	నుయ్యి పళ్ళెము, గిలక యేర్పాటుతో
10	రంగనాథన్, యన్	పురుషుడు	నిమ్న జాతి	[illegible]	కుర్చీ
11	షేక్ మహమ్మదు, యస్ ఎ	పురుషుడు	ముస్లిం	[illegible]	మోటారుకారు
12	షణ్ముగం, ఎ యమ్	పురుషుడు	నిమ్న జాతి	20 (89) [illegible] వీధి, [illegible] గార్డెన్స్	విల్లు & అంబు

(5-వ పేజీ చూడండి)

[4 వ పేజీ నుండి]

మద్రాసు కార్పొరేషన్ - ఎన్నికలు

వరుస సంఖ్య (1)	అభ్యర్థుల పేర్లు (2)	అభ్యర్థులు పురుషుడు లేక స్త్రీ (3)	అభ్యర్థుల కులము. (4)	అభ్యర్థుల అడ్రసు (5)	అభ్యర్థులకు కేటాయించిన ప్రత్యేక చిహ్నములు (6)
	డివిజన్ నెం. 34 [నుంగంబాకం]				
1	దేశికన్, సి. యి. కె.	పురుషుడు	నిమ్న జాతి	80, పటేల్ వీధి	నుయ్యి పక్కను, గిలక ఏర్పాటుతో
2	డా॥ దేశికాచారి, వి. టి.	పురుషుడు	హిందువు	12, రాజగోపాలన్ చెట్టి వీధి	గొడుగు
3	సుందరం నాయకర్, వి.	పురుషుడు	హిందువు	6, మేల్ పట్ట ముత్తునాయకన్ వీధి	పుష్పము
4	గోవిందస్వామి, యస్. ఆర్.	పురుషుడు	హిందువు	15-డి, గుమరప్ప మొదలి వీధి	మోటారుకారు
5	కృష్ణమూర్తి, టి. టి.	పురుషుడు	హిందువు	1, క్రిష్ణమాచారి రోడ్డు	ఒంటె
6	నాగముని, కె. యస్.	పురుషుడు	నిమ్న జాతి	8, విలేజిరోడ్డు, I వ వీధి	మందపాటి నల్లని సున్నలో ఒక ఎద్దు
7	పార్థసారథి చెట్టి, డి.	పురుషుడు	హిందువు	31, విలేజిరోడ్డు	ఒక ఎద్దు
8	రఘువులదాస్, కె.	పురుషుడు	నిమ్న జాతి	5, సెల్వనాథన్ వీధి, చెట్ పట్	తెరచాప & నావ
9	రామచంద్రన్, యల్.	పురుషుడు	హిందువు	11, మేల్ పాడి ముత్తునాయకన్ వీధి	పక్షి (చిలుక)
10	స్వామి, ఎ.	పురుషుడు	నిమ్న జాతి	80, ఇటికె ఆవరు రోడ్డు, కోటేరి	మందపాటి నల్లని సున్నలో పులి
11	సుబ్రహ్మణ్య మొదలియార్.	పురుషుడు	హిందువు	6, వైద్యనాథ మొదలి వీధి, చెట్ పట్.	పులి
12	తంగదురై, ఎ.	పురుషుడు	నిమ్న జాతి	50, విలేజి రోడ్డు	కూజా
	డివిజన్ నెం. 35 [కోడంబాకం]				
1	అర్పుతరాజ్, యస్.	పురుషుడు	ఇండియన్ క్రిస్టియన్	అర్పుతేటు చూళై మేడ రోడ్డు	గొడుగు
2	దొరైసింగం, ఆర్.	పురుషుడు	హిందువు	78, కోడంబాకం హైరోడ్డు త్యాగరాయనగర్	ఒక ఎద్దు
3	జేసుదాసన్, ఎ యస్	పురుషుడు	ఇండియన్ క్రిస్టియన్	34, చూళై మేడు రోడ్డు	గుఱ్ఱము
4	కుప్పుస్వామి, వి ఆర్.	పురుషుడు	నిమ్న జాతి	వ్యవసాయము	నుయ్యి-పక్కను, గిలక యేర్పాటుతో
5	రంగనాథన్, ఎ	పురుషుడు	హిందువు	94, పూనమల్లి హైరోడ్డు, అమింజకరై	పుష్పము
6	వినాయకం, కె	పురుషుడు	హిందువు	141, ఆర్కాట్ రోడ్డు	పులి
	డివిజన్ నెం 36 (త్యాగరాయ నగర్ - ఉత్తరం)				
1	కృష్ణమూర్తి, ఎస్	పురుషుడు	హిందువు	6, రాజాచార్ వీధి	గొడుగు
2	రామస్వామి నాయుడు, యస్	పురుషుడు	హిందువు	41, ఉస్మాన్ రోడ్డు	ఒక ఎద్దు
3	వేణుగోపాలన్, ఆర్	పురుషుడు	హిందువు	8, గాంధీ వీధి	నుయ్యి-పక్కను, గిలక ఏర్పాటులో
	డివిజన్ నెం 37 (రాయపేట)				
1	అరసు, డి టి	పురుషుడు	హిందువు	37, పిళ్లయార్ కోయిల్ వీధి తేనాంపేట	మోటారుకారు
2	కాబులకన్న మొదలియార్, కె.	పురుషుడు	హిందువు	12, తాండవరాయన్ వీధి	ఒక ఎద్దు
3	మార్తాండం పిళ్లై	పురుషుడు	హిందువు	122, లాయడ్సు రోడ్డు	పుష్పము
	డివిజన్ నెం 40 [చేపాకు]				
1	చెంగల్వరాయన్, సి	పురుషుడు	హిందువు	82, వీరరాఘవ మొదలి వీధి	మోటారుకారు
2	ఏకాంబరం, కె ఎస్.	పురుషుడు	హిందువు	15, రంగనాథం వీధి	ఒక ఎద్దు
3	శకుంతలాబాయి	స్త్రీ	హిందువు	9, ముత్రేస్ గేటు రోడ్డు	కూజా
4	సారంగపాణి, సి టి	పురుషుడు	హిందువు	14, అయ్యా పిళ్ళై వీధి	విల్లు & అంబు
5	త్రిపురసుందరి అమ్మాళ్, టి ఎల్	స్త్రీ	హిందువు	44, అరుణాచల నాయకన్ వీధి, చింతాద్రిపేట	మందపాటి నల్లని సున్నలో ఒక ఎద్దు
	డివిజన్ నెం 41 [తిరువల్లిక్కేణి]				
1	అభార్, ఎ ఆర్ వి	పురుషుడు	హిందువు	22, ఈశ్వరదాస్ లాల వీధి	గుఱ్ఱము
2	కుప్పుస్వామి	పురుషుడు	హిందువు	43, తాండవమూర్తి చెట్టి వీధి.	పులి
3	రఘునాథన్, ఎ ఇ	పురుషుడు	హిందువు	14, దక్షిణమాడ వీధి	ఒక ఎద్దు
	డివిజన్ నెం 42 [జాంబజార్]				
1	దొరైస్వామి, ఎ	పురుషుడు	హిందువు	60, ఎస్ ఎం వి సుడి వీధి	గుఱ్ఱము
2	కందస్వామి	పురుషుడు	హిందువు	24, సాంథియన్ రోడ్డు, ఎగ్మూరు.	ఒక ఎద్దు
3	మహమ్మద్ అలీ, ఎ ఎస్	పురుషుడు	ముస్లిం	233, దేవరాయ ముదలి వీధి	పులి
4	మహమ్మద్ హాయత్, ఎం ఎం	పురుషుడు	ముస్లిం	34, నూరప్ప ముదలి వీధి	ఒంటె
5	తిరునావుక్కరసు, టి	పురుషుడు	హిందువు	2/8 నూరప్ప మొదలి వీధి	మోటారుకారు
	డివిజన్ నెం 43 [మీర్ సాహెబ్ పేట]				
1	బాలసుందరం నాయకర్, కె	పురుషుడు	హిందువు	42/ఎ, బార్బర్స్ బ్రిడ్జిరోడ్డు	గుఱ్ఱము
2	గోపాల్, టి కె ఆర్	పురుషుడు	హిందువు	2/21, ఫస్టులైన్ బీచి	పుష్పము
3	కరీమ్, ఎం ఎ	పురుషుడు	ముస్లిం	110, బార్బర్సు బ్రిడ్జిరోడ్డు కృష్ణాంపేట	గొడుగు
4	మునవర్ హుసైన్	పురుషుడు	ముస్లిం	46, అబ్దుల్ కరీం వీధి	ఒక ఎద్దు
5	తిరువలు గూడూర్	పురుషుడు	నిమ్న జాతి	10, రాం నగర్ 4 వ సందు	ఒంటె
	డివిజన్ నెం 44 [మైలాపూరు - ఉత్తరం]				
1	జానకిరాం చెట్టి, జి	పురుషుడు	హిందువు	18, వెంకటనారాయణరోడ్డు, త్యాగరాయనగర్	
	డివిజన్ నెం 45 (మైలాపూరు - దక్షిణం)				
1	అహల్యా సంతానం	స్త్రీ	హిందువు	12, ఆరండేల్ వీధి	గొడుగు
2	ఆనందనాయకి, టి ఎన్	స్త్రీ	హిందువు	24-బి, సుబ్రహ్మణ్య మొదలి వీధి, పురశవాక్కం	మందపాటి నల్లని సున్నలో ఒక ఎద్దు
3	దొరైరాజ్, ఎ	పురుషుడు	క్రిస్టియన్	16, కార్ల్టన్ స్మిత్ రోడ్డు, గోపాలపురం, రాయపేట	ఒక ఎద్దు
4	మంగాడు రత్నవేలు	పురుషుడు	హిందువు	48, ఉత్తర మాడ వీధి	పుష్పము
5	శకుంతలాబాయి	స్త్రీ	హిందువు	9, ముత్రేస్ గేటు రోడ్డు	కూజా
6	వరదప్ప చెట్టి, ఎ	పురుషుడు	హిందువు	84, దక్షిణ మాడ వీధి, మైలాపూరు	తాళము & చెవి
7	విజయలక్ష్మి, ఎస్	స్త్రీ	హిందువు	17, లాజరస్ చర్చిరోడ్డు, శాంతోం	గుఱ్ఱము
	డివిజన్ నెం 46 [తేనాంపేట]				
1	ఏకాంబర నాయకర్, టి	పురుషుడు	హిందువు	27 రామస్వామి నాయకన్ వీధి, ఆళ్వార్ పేట	ఒక ఎద్దు
2	కణ్ణప్పన్	పురుషుడు	హిందువు	11-ఎ, ఎల్డామ్స్ రోడ్డు	పులి
	డివిజన్ నెం 47 (త్యాగరాయనగర్ - దక్షిణం)				
1	రంగాచారి, వి వి	పురుషుడు	హిందువు	8, సర్ మహమ్మద్ ఉస్మాన్ రోడ్డు	ఒక ఎద్దు
2	కన్నప్ప నాయుడు, వి	పురుషుడు	హిందువు	భజనకోవెల వీధి	పులి
3	సుబ్రహ్మణ్యం, కె ఎం	పురుషుడు	హిందువు	10, రామానుజం వీధి	పుష్పము
	డివిజన్ నెం 48 (సైదాపేట)				
1	కన్నియప్పన్, ఎం	పురుషుడు	హిందువు	77, కారణీశ్వరప్ప మొదలి వీధి చూళై	పులి
2	రత్నవేలు, ఎం ఎస్	పురుషుడు	హిందువు	48, కూత్తుం పిళ్ళయార్ గుడి వీధి	మోటారుకారు
3	శక్తివేల్ మొదలియార్, ఎం	పురుషుడు	హిందువు	10, టాంక్ స్క్వేర్ వీధి	ఒక ఎద్దు
	డివిజన్ నెం. 49 (గిండీ)				
1	గణపతి నాయకర్.	పురుషుడు	హిందువు	8, అరసప్ప ముదలి వీధి, పరుశవాక్కం	పులి
2	గుంటూరు నరసింహారావు.	పురుషుడు	హిందువు	163, గాంధీనగర్, అడయార్	ఒక ఎద్దు
3	లోకనాథం, డి.	పురుషుడు	హిందువు	3/27, బ్రాడ్వే	పక్షి
4	రాధాకృష్ణన్.	పురుషుడు	హిందువు	156, జోన్సు రోడ్డు, సైదాపేట	మోటారు
	డివిజన్ నెం. 50 (అడయార్)				
1	విల్ఫ్రెడ్ ఆదినారాయణం, ఎ.	పురుషుడు	ఇండియన్ క్రిస్టియన్	127, దామోదరపురం	పులి
2	హన్సరాజ్, కె.	పురుషుడు	హిందువు	66, మండవల్లి వీధి, మైలాపూరు	ఒక ఎద్దు
3	కృష్ణన్, కె.	పురుషుడు	హిందువు	ఉపాధ్యాయుడు, హాంబుల్ కాలేజ్, అడయార్	గుఱ్ఱము

ఓటింగు—పోలు, ఇదివరలోనే ప్రకటింపబడియున్న తేదీలందును, పోలింగ్ స్టేషన్లవద్దను, ఉ. 7 గం.ల నుండి సా. 6 గం.ల వరకు—మ. 12 నుంచి 1 గం. వరకు ఒక గంట విరామముతో—జరుపబడును.

రిప్పన్ బిల్డింగ్సు,
మద్రాసు.
తే. 3—9—1952.

సి. నరసింహం,
కమీషనర్,
మద్రాసు కార్పొరేషన్.

కార్పొరేషన్ ఎన్నికలు

కాంగ్రెసు అభ్యర్థుల తరఫున తీవ్ర ప్రచారం

మద్రాసు, సెప్టెంబరు 8: మద్రాసు కార్పొరేషను ఎన్నికలలో దక్షిణ త్యాగరాయనగరానికి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న డా॥ సి. వి. అనంగరాచారిగారినీ, ఉత్తర త్యాగరాయనగరానికి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న యస్. రామస్వామి నాయుడుగారినీ బలపరచడానికి నిన్న సాయంత్రం త్యాగరాయనగరం రాజాజీవాకులో బహిరంగసభ జరిగింది. శ్రీ రాజం రామస్వామి ఎం. ఎల్. ఎ. గారు సభకు అధ్యక్షత వహించారు.

సి. పి. సుబ్బయ్యగారు దేశాన్ని ఉద్ధరించగల సంస్థ కాంగ్రెసు ఒక్కటేననీ, అందువల్ల కాంగ్రెసును బలపరచవలసిన అవసరం అందరిపైనా వున్నదనీ అన్నారు.

టి. చెంగల్వరాయన్ గారు మద్రాసును మంచినీటిసమస్య పరిష్కారంగా వాలంటే కృష్ణా - పెన్నారు ప్రాజెక్టు నిర్మాణం కావలసి ఉన్న దనీ, అందుకు కాంగ్రెసుకే ఓటివ్వాలనీ తెలిపారు.

అనంతనాయకి, చిన్న అన్నామలై బాలామణి, బాలసుబ్రహ్మణ్యం మున్నగువారు రాజాజీ ప్రభుత్వం పేదవారికి ప్రయోజనకరమైన ఎన్నో ఉపకారాలను చేస్తున్నదనీ వారి ప్రభుత్వం ఇంకా ప్రయోజనకరమైన పనులు చెయ్యాలంటే, దేశంలో శాంతిభద్రతలు ఉండాలంటే కాంగ్రెసునే బలపరచాలని చెప్పారు. డా॥ అనంగరాచారిగారి అభివందనాలతో సభ ముగిసింది.

ఏకుశాపుల డివిజనులో కాంగ్రెసు అభ్యర్థి అయిన జి. ఉమాపతిగారిని బలపరచడానికి వేలాయుధంగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. పరిశ్రమల మంత్రి డా॥ ఉడిపి కృష్ణారావుగారు నగరంలో కార్పొరేషను ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను బలపరచవలసినదనీ, చెన్న రాష్ట్రంలో రాజాజీ ప్రభుత్వం రైతులకు, పేదలకు లాభించేకం(డ్రో)ళ్లు రద్దును అమలు పరిచి, మద్యనిషేధాన్ని సాగిస్తున్నదనీ, భూమి సంస్కరణలు మున్నగు శాసనాలు చెయ్యగలదనీ చెప్పారు.

జి ఉమాపతి, జి. రంగయ్యనాయుడుగారలు మాట్లాడాక సభ ముగిసింది.

తిరువళిక్కేణి డివిజనులో కాంగ్రెసు అభ్యర్థి ఎన్. ఇ. రఘునాథన్ గారి అభ్యర్థిత్వాన్ని బలపరచడానికి డా॥ పి. సుబ్బరామన్ గారి అధ్యక్షతను నిన్న బహిరంగసభ జరిగింది. డా॥ సుబ్బరామన్ గారు మద్రాసులో కాంగ్రెసు ఏర్పరచినది మైనారిటీ ప్రభుత్వం గాదనీ, ప్రజాహృదయం ఇంకా కాంగ్రెసు వైపుకే మొగ్గిఉన్నదనీ, అందువల్లనే కాంగ్రెసు ఇక్కడ ప్రభుత్వాన్ని స్థాపించి, ప్రజోపయోగకరమైన పనులు చేయగల్గుతోందనీ కాంగ్రెసు అభ్యర్థులను ఈ ఎన్నికల్లో బలపరచవలసిందనీ చెప్పారు.

సాపుకార్పేటలో కాంగ్రెసు అభ్యర్థి అయిన డా॥ కె. వి. స్వామి, గిండీలో కాంగ్రెసు అభ్యర్థి అయిన గుంటూరు నరసింహారావుగారిని బలపరచడానికి సభలూ ప్రచారమూ అనుదినమూ జరుగుతోంది.

మల్లవరం హత్యా కేసులో ముద్దాయిల విడుదల

తిరుపతి, సెప్టెంబర్ 4: మల్లవరం హత్యకేసులో ముద్దాయిలైన ఎల్. లక్ష్మమ్మ, జ్ఞానమ్మలు నిర్దోషులని విడుదలచేస్తూ స్థానిక స్టేషనరీ సబ్ మేజస్ట్రేటు నిన్న ఉత్తరవుచేశారు. వీరిద్దరూ తల్లి కూతుర్లు. జ్ఞానమ్మ భర్త లక్ష్మమ్మ తమ్ముడే. తల్లి కూతురు కలిసి అతనిని విషం పెట్టి చంపారని చంద్రగిరి పోలీసువారు నేరారోపణచేశారు. చనిపోయిన వ్యక్తి త్రాగుబోతు అగుటచే వీరు అతనితో పడలేక చంపివేశారని ప్రాసిక్యూషన్ తెలిపిన అంశాన్ని సాక్షులెవరూ బలపరచలేదనీ, పైగా చనిపోయినవ్యక్తికి భార్యాపిల్లలంటే చాలా అపేక్షగా వుండేవాడనీ, లక్ష్మమ్మే అతనిని పెంచి పెద్దచేసి తన కూతురినిచ్చి పెండ్లిచేసిందనీ ప్రాసిక్యూషన్ తరఫు 8 వ సాక్షి చెప్పాడనీ మేజస్ట్రేటుగారు తీర్పులో పేర్కొన్నారు. ఇన్క్వెస్టు రిపోర్టు నేరం ఒప్పుకొనుటను సూచించా ఒప్పుకొన్నారనేందుకు సాక్ష్యం ఏమీ లేదనీ డాక్టర్ పాషాణంవల్ల చావు సంభవించిందంటే, ఇంక్వెస్టు రిపోర్టులో గన్నేరుపప్పువల్లనని వున్నదని కూడా మేజస్ట్రేటు పేర్కొన్నారు. ముద్దాయిల తరఫున అల్లాడి రామకృష్ణ టి. శ్రీనివాసన్ గార్లు వాదించారు.

మాతా శిశుసంరక్షణ కేంద్రాల ఉత్తమ నిర్వహణకు ప్రోత్సాహం

ఏలూరు, సెప్టెంబరు 5: పశ్చిమ గోదావరి జిల్లాలోని మాతా శిశుసంరక్షణ కేంద్రాలలో ఏనాలుగైదు ఉత్తమంగా నిర్వహింపబడిన కేంద్రానికి జిల్లా ఆరోగ్యశాఖాధికారి ఒక రోలింగు షీల్డు బహుమానంగా ఏర్పాటు జరిగింది. ఈ మాత్రం శిశు సంక్షేమ సంఘంవారు జిల్లా కలెక్టరు ద్వారా చేసు ఆరోగ్యశాఖాధికారికి అందచేశారు.

విశ్వవిద్యాలయం విద్యాప్రమాణాలు

కేంద్రప్రభుత్వ బిల్లుకు ఉపాధ్యక్షుల సభ ప్రాతికూల్యం

మదరాసు, సెప్టెంబర్ 7: ఇండియా ప్రభుత్వం తలపెట్టిన యూనివర్సిటీల (ప్రమాణముల నియమమునకు) బిల్లును కేంద్రప్రభుత్వం ఉపసంహరించుకోవాలని నేడిక్కడ జరిగిన భారత విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల ప్రత్యేక సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

దేశంలోగల 29 యూనివర్సిటీల ప్రతినిధులు యీ సమావేశానికి హాజరైనారు. వీరుచేసిన తీర్మానం ఇలా ఉంది "ఇండియా ప్రభుత్వం పంపిన యూనివర్సిటీల చిత్తుబిల్లును యీ సభవారు సావధానంగాను జాగ్రత్తగాను ఆలోచించిచూడటను ఇండియా ప్రభుత్వం విద్యాశాఖ మంత్రివర్గ ప్రతినిధి తెలిపిన విషయాలను విన్న మీదటను పైబిల్లును ఉపసంహరించమని ఇండియా ప్రభుత్వాన్ని కోరాలనే నిర్ణయానికి వచ్చింది.

పలు యూనివర్సిటీలలో ప్రమాణముల నియమము సమన్వయము జరగటం అవశ్యకమేనని ఇంగ్లాండులో ఉండేలాగున యూనివర్సిటీ గ్రాంటుల కమిటీ ఒకటి ఇండియా ప్రభుత్వం నియమించాలనికూడా సభవారు తీర్మానించారు.

మహాసభ బహిరంగ సమావేశానికి గౌహతి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలరు శ్రీ కె. కె. హాండిక్యూగారు అధ్యక్షత వహించినారు.

మహాసభవారు యూనివర్సిటీల బిల్లు క్లాజులన్నిటిని విమర్శగా చర్చించి, వివిధయూనివర్సిటీల ప్రమాణములను వ్యవహారాలను సమన్వయ పరచుట అవసరమే అయిననూ, బిల్లులోని నియమాలు యూనివర్సిటీ విద్యత్వధి స్వేచ్ఛకు యూనివర్సిటీల అభివృద్ధికి కొంతవరకు భంగకరముగా నుండున్న వనే అభిప్రాయానికి వచ్చారు. యూనివర్సిటీల వ్యవహారాలను సమన్వయించటానికి ఇంటర్ యూనివర్సిటీ బోర్డు యిదివరకే కొన్నియేండ్లనుండి చర్యలు తీసుకొన్నదనికూడా సభవారు విశదపరచియున్నారు.

భారత విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లుగల ఇంటర్ యూనివర్సిటీ బోర్డుకు యింకా విశేషాధికారాలిచ్చి వివిధ విశ్వవిద్యాలయాల కార్యములను ప్రమాణములను సమన్వయింపచేసే బాధ్యత ఆ బోర్డుకు వదలడం మంచిదని యీ సభవారు అభిప్రాయం వెల్లడించారు. ఆ బోర్డుకు విశేషాధికారాలు సంక్రమింపచేసేటట్టయితే దానికి తగినట్లుగా డబ్బు కూడా యెక్కువగా యివ్వాలని కోరబడింది.

ఇంటర్ యూనివర్సిటీబోర్డు స్థాయి సంఘాధ్యక్షులైన డా॥ ఏ. లక్ష్మణస్వామి మొదల్యారుగారు పై తీర్మానములను ప్రతిపాదించారు.

సింహళ - భారతీయ సంబంధాలు

మాజీ హైకమిషనర్ కేశవమీనన్ అభిప్రాయాలు

మద్రాసు, సెప్టెంబరు 7: సింహళంలో ఇదివరదాకా భారతీయ రాయబారిగా పనిచేసిన శ్రీ కె. పి. కేశవమీనన్ ఈ వేళ ఇక్కడ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, ఇండియా సింహళాల సంబంధ బాంధవ్యాలు కాలక్రమేణ బాగుపడగలవన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు. సింహళ భారతీయుల సమస్య పరస్పర సంప్రదింపులద్వారా సామరస్యమార్గాన పరిష్కరించు కోటానికి ప్రయత్నించాలనీ, అయితే ఈ మార్గాన లక్ష్యాన్ని సాధించడానికి కొంతకాలం పడుతుందనీ ఆయన అన్నారు.

అర్హతగల భారతీయులకు సింహళ పౌరసత్వాలు సునాయాసంగా లభింపజేసే నిమిత్తం, ప్రభుత్వం ప్రస్తుత శాసనంలో కొన్ని సవరణలు చేయాలనికూడా ఉద్దేశిస్తున్నట్లు తెలియవచ్చింది.

మీనన్ గారు 8 రోజులపాటుమద్రాసులో వుండి అటుతర్వాత మలబార్ వెళ్లిపోతారు.

ఢిల్లీలో ద్వారం నాయుడుగారి కచేరి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: సుప్రసిద్ధ ఫిడేల్ వాద్య విద్వాంసుడైన ద్వారం వెంకటస్వామి నాయుడుగారు గురుదేవ రవీంద్ర భవన నిర్మాణ నిధి సహాయార్థమై నేషనల్ ఫిజికల్ లేబరేటరీ మందిరంలో నేటి సాయంత్రం కచేరి చేసారు.

ఢిల్లీ రోటరీక్లబ్బువారు ఏర్పాటు చేసిన ఈపాటకచేరీకి భారత ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ గారు అధ్యక్షత వహించారు. "ఫిడేల్ వాద్యంలో మంచి అందె వేసినచెయ్యి" అని నాయుడుగారిని రాధాకృష్ణన్ గారు గొప్పగా ప్రస్తుతించారు.

త్యాగరాజు, దీక్షితులు, శ్రీనివాసయ్యంగారు మొదలైన సుప్రసిద్ధ కర్ణాటక వాగ్గేయకారుల పాటలను చాలా వాటిని నాయుడుగారు తమ ఫిడేలు మీద బహుకమ్మగా వినిపించారు. శుభపంతువరాళి పల్లవి పాడేటప్పుడు ఆయన నిజంగా శ్రోతలను పరవశానందంలో ముంచెత్తారు. అందులో ఆయన వైచిత్రి, నానా, పాశ్చాత్య సంగీత గ్రంథాలుకూడా బాగా ప్రదర్శించారు. చివరకు నాదేశ గానవాహినిలో సభ్యులందరూ తదేకంగా పరవశులై పోయినారు.

రసాయనిక పరిశ్రమ ప్రాధాన్యం

రసాయనిక ద్రవ్య ఉత్పత్తిదార్లకు పరిశ్రమలమంత్రి ఉద్బోధ

సికింద్రాబాదు, సెప్టెంబరు 8: "రసాయనిక పరిశ్రమకు నేను చాలా ప్రాముఖ్యము యిస్తున్నాను. ఇనుము, ఉక్కు పరిశ్రమ తరువాత ఈ పరిశ్రమకే నేను ప్రాధాన్యం యిస్తున్నాను" అని భారతప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమలశాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు నేను యిక్కడ ప్రకటించారు.

భారత రసాయనిక ఉత్పత్తిదార్ల వార్షికసభలో ఉపన్యసిస్తూ ఆ చారిగారు యింకా ఇలా అన్నారు: కొద్దిరోజులలో ప్లానింగు కమిషను అంతిమ నివేదిక ప్రకటితమవుతుంది. రసాయనిక పరిశ్రమకు, ఇతర పరిశ్రమలకు ఎటువంటిస్థానం యివ్వాలో అని వేదిక స్పష్టం చేస్తుంది. ప్రయివేటు పారిశ్రామికులు ప్లానింగు కమిషనుపై ఆధారపడి వుండవలసిన అవసరంలేదు. తాము తయారుచేసిన వస్తువుకు గిరాకీ యేర్పడేవరకూ రసాయనిక పారిశ్రామికులు ఆగలేక లేదనేమాట వాస్తవమే. అట్టి గిరాకీ యేర్పడుతుందని తలచి వారు ఉత్పత్తి చేయాలి. దిగుమతులు రావడానికి అంగీకరించే దేయిడల స్థానికంగా వుత్పత్తి అయ్యే వస్తువులు వాటి స్థానాన్ని ఆక్రమించేటట్లు చేయడం కష్టము. సాధ్యమైనంతమట్టుకు ఉత్పత్తిదార్లు ముడిపదార్థాలనుకూడా ఉత్పత్తి చేయాలి. దేశమందలి వివిధ రాష్ట్రీయ ప్రభుత్వాలు వాణిజ్య పరిశ్రమల విషయంలో పరస్పర విరుద్ధములయిన విధానాలు అవలంబిస్తున్నవని అంటున్నారు. కాని ఫెడరల్ ప్రభుత్వంలో విధానాలవైవిధ్యం వుండక తప్పదు. అమ్మకంపన్ను విధించడం సమంజసమే. బహుముఖమైన అమ్మకంపన్ను బొంబాయి వ్యాపారస్థులకు యిష్టంలేకుండా వున్నది. కాని అది హానికరంకాదు. వివిధ రాష్ట్రాల ఆర్థికశాఖ మంత్రులు అక్టోబరులో ఢిల్లీలో సమావేశమై పన్నుల విషయమై చర్చిస్తారు. సంతృప్తికరమైన పరిష్కారం జరుగుతుందని ఆశిస్తున్నాను.

ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి శ్రీ ఎస్. రామకృష్ణారావుగారు మాట్లాడుతూ ఇలా అన్నారు. పారిశ్రామికాభివృద్ధికి హైదరాబాదు ప్రభుత్వం విశేషంగా తోడ్పడింది. ప్రభుత్వంవారు పరిశోధనను ప్రోత్సహించారు. హైదరాబాదు పరిశోధనాగారాలు దేశాభివృద్ధికి తోడ్పడ్డాయి. రసాయనిక ద్రవ్య ఉత్పత్తిదార్లు తమ పరిశ్రమలను మంచిపద్ధతులలో అభివృద్ధి చేయాలి కొన్ని సంవత్సరాల వరకు లాభం పొందే ఉద్దేశాన్ని విసర్జించి దేశాభివృద్ధికి తోడ్పడాలి"

డా॥ భట్ తన అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు:—

'మన దేశంలో ఉక్కు, బట్టలు, లోహాలు, కాగితాలు, తైలాల శుద్ధి మున్నగు పరిశ్రమలు అభివృద్ధిచెందుతున్నాయి వీటికి ఉపయోగపడే రాసాయనిక పరిశ్రమను ఔన్నత పరిశ్రమను గూర్చి అప్పుడప్పుడు పరిశీలన చేయడం అవసరము. పరిశ్రమకు కావాల్సిన ముడిపదార్థాలను సహకార పద్ధతిలో కొనాలి. ఓషధుల కంట్రోలు విషయములో వివిధ రాష్ట్రీయ ప్రభుత్వాలు వివిధమైన విధానాలను అవలంబిస్తున్నవి. అని ఒకేవిధానాన్ని అవలంబించేటట్లు కేంద్రప్రభుత్వం చేయాలి

శ్రీకాకుళం జిల్లాలో ఆదర్శగ్రామ నిర్మాణం

శ్రీకాకుళం, సెప్టెంబరు 8: ఇక్కడికి 6 మైళ్ళలో గల రామకృష్ణాపురమును ఆదర్శ గ్రామముగా మార్చుటకు ఈ 1-వ తేదీని ఆంకురార్పణ జరిగింది ఆ సందర్భంలో జిల్లా కలెక్టరు ఎన్. భగవాన్దాసుగారి అధ్యక్షతను సభ జరిగింది ప్రవీణాల భగవాన్దాసుగారి నాయకత్వాన శంకుస్థాపన జరిగింది. గ్రామంలో రేడియో ఏర్పాటు చేశారు పార్కు వేయటానికి, నుయ్యి త్రవ్వడానికి, ఏర్పాటు చేశారు. నూలు తీసేందుకు ఒకశాల కట్టించారు. వ్యవసాయం, పశువైద్యం గురించి ఆయా శాఖల ఉద్యోగులు రైతులకు సలహాలిచ్చారు ఆ గ్రామస్థుడు డాక్టర్ జి. ఎల్. శాస్త్రిగారు ఇదివరకే ఇక్కడ మంచి రోడ్లు వేయించారు. (స్వ. వి)

సామర్లకోటలో కుటీర పరిశ్రమల ప్రదర్శనం

సామర్లకోట, సెప్టెంబరు 8: కమ్యూనిటీ ప్రాజెక్టుపని, గాంధీజీ జన్మదినమైన అక్టోబరు 2-వ ప్రారంభం అవుతుందనీ, ఆ రోజున ఇక్కడ కుటీరపరిశ్రమల, వ్యవసాయ ప్రదర్శనం ఏర్పాటుచేయవలసిందనీ శ్రీ ప్రా. ఆఫీసరు మాగంటి బాపినీడుగారు నిన్న నిక్కడ ఒకసభలో స్థానిక ప్రముఖులకు సలహాఇచ్చారు. కమ్యూనిటీ ప్రాజెక్టు ఆశయం వివరించారు. వారిసూచనననుసరించి ప్రదర్శనం ఏర్పాటుచేయడానికి ఒక సంఘం ఏర్పాటయింది దానికి ఎ. సర్వేశ్వర శర్మగారు కార్యదర్శి, సాంస్కృతిక మహాసభకూడా జరుపుతారు. ప్రదర్శనంలో పాల్గొనదలచేవారు తమతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలని కార్యదర్శి కోరుతున్నారు.

దక్షిణ రైల్వే.

గుంతకల్లు జిల్లా – గుంతకల్లు సబ్ డివిజన్‌లో హిందూపురము నుండి గుంతకల్లు, గుంటూరు – మాచర్ల బ్రాంచిలో సహా, గుంతకల్లు నుండి తాడిపత్రి వరకు గల మొత్తము దూరమునకు రాళ్లు, ఇసుక, మొరం కంకర, రాతి గుండ సప్లయి చేయు పనికి సీలువేసిన టెండర్లు మైసూరు దక్షిణ రైల్వే రీజనల్ ఇంజనీరుగారి ఆఫీసులో, 23–9–1952 తేది మంగళవారము సా॥ 3 గంటలవరకు కోరబడుచున్నవి.

టెండర్లు నిర్ణీత ఫారములో ఉండవలెను. సదరు టెండరు ఫారములు వాటి ఖరీదు క్రింద రు. 10/-లు (పది రూపాయలు మాత్రమే) మైసూరు దక్షిణ రైల్వే రీజనల్ అకౌంట్సు ఆఫీసరుకు చెల్లించి, సదరు రశీదును చూపించి, రీజనల్ ఇంజనీరు దక్షిణ రైల్వే, మైసూరు వారి ఆఫీసు వద్ద పొందవచ్చును. ఏ సందర్భములలోనైనను టెండరుఫారము ఖరీదు వాపసు చేయబడదు.

టెండరు ఫారములు 22–9–1952 తేది సోమవారం మ॥ 12 గంటలవరకు జారీ చేయబడును.

మైసూరు, దక్షిణ రైల్వే రీజనల్ అకౌంట్సు ఆఫీసరుకు ముందుగా బయానా సొమ్ము రు. 2,000/-లు 23–9–1952 తేది సోమవారము సా॥ 3 గంటలలోగా చెల్లించవలెను.

టెండరుదార్లు తమ టెండర్లతో రాబడి పన్ను చెల్లుబడి సర్టిఫికేటును ఒరిజనలులో పంపవలెను.

కనీసపు టెండరు గాని మరి ఏ టెండరు గాని అంగీకరింపవలసిన బాధ్యత రీజనల్ ఇంజనీరుగారికి లేదు.

హైద్రాబాద్ అల్లరులకు ప్రధాన కారకులెవరు?

ప్రభుత్వ ప్రకటన పూర్తిపాఠం

'పాకిస్తాన్ అనుయాయుల' ప్రవేశంతో పరిస్థితి విషమించిన సూచన

హైద్రాబాద్, సెప్టెంబరు 6: కొన్ని స్థానిక పత్రికలు, కొన్ని రాజకీయ పక్షాలనాయకులు, గర్భంగం చెందిన ఇతర శక్తులు మొన్న 3, 4 తేదీలలో దురదృష్టవశాత్తు జరిగిన తుపాకీ కాల్పుల సంఘటనల గూర్చి ఎక్కువగా అతిశయోక్తులతో కూడిన వార్తలను ప్రచురించడం, నిక్కచ్చిగా దురాగ్రహంతో కూడిన ప్రకటనలను చేయడం కొనసాగిస్తున్నారు. ఈ సంఘటనలు జరిగిన మొదటి రోజు (3 వ తేదీ) రాత్రి ముఖ్యమంత్రి గారు వారిని గూర్చి కొన్ని వివరాలను తెలియజేస్తూ ఒక రేడియో ప్రసంగం చేసినారు. మొత్తం మీద వార్తాసంస్థలన్నీ జరిగిన సంఘటనలను గూర్చి ఉన్నవి ఉన్నట్లుగా వార్తలను పంపినవి. కాని, స్థానిక పత్రికల్లో కొన్ని, తుపాకీ కాల్పులవల్ల మరణించిన వార్ల సంఖ్యను, గాయపడ్డవారి సంఖ్యను గోరంతను కొండంతలుగా చేసి ప్రచురించడం కొనసాగిస్తున్నవి. పేర్కొనబడిన వ్యాసాలు, ప్రకటనలు, ఉద్దేశ్యపూర్వకంగా చెబుతున్న తప్పుడుమాటలేగాక ఉద్రిక్త పరిస్థితిని కలిగించి, ప్రజల ఉద్రేకాలను రెచ్చగొట్టడానికై ఉద్దేశింపబడినవై ఉండడంవల్ల ప్రభుత్వం ఈ దిగువ విషయాలను అధికారరీత్యా పత్రికలకు విడుదలచేస్తున్నది. (ఈ ప్రకటన సంగ్రహంగా నిన్నటిపత్రికలో ప్రకటింపబడింది.)

హైదరాబాదు నగరంలో 3 వ తేదీన అసలు అల్లరి ఆరంభమైంది. నగరంలోనున్న పెక్కు పాఠశాలల తాలూకు విద్యార్థులు ఒక పాఠశాల నుంచి మరొక పాఠశాలకు, ఆరోజు ఉదయం 10 గం. ల నుంచి ఏ విధమైన ఊరేగింపులూ, సభలూ జరుపగూడదనీ, ఆయుధాలు వగైరా వస్తువులను చేతిలోపట్టుకొని తిరుగగూడదనీ నగర పోలీసుచట్టం తాలూకు 22 వ దఫానుసరించి పోలీసు కమీషనరు జారీచేసిన నిషేధపుటుత్తరువును ఉల్లంఘించి ఊరేగింపులుగా బయలుదేరి తిరిగినారు. నగరంలో వివిధ ప్రాంతాల్లో అనేక విద్యార్థుల ఊరేగింపులు ఏ విధమైన బలప్రయోగం లేకుండా, కొన్ని ప్రాంతాల్లో పోలీసులపై రాళ్ళురువ్వి, కోపం కలిగించినప్పటికీ ఎక్కడివాళ్ళు అక్కడికి పంపివేయబడినారు. సిటీ కళాశాల, ఇతర పాఠశాలల తాలూకు 15 వేల మంది విద్యార్థులు నగర పోలీసుమైదానానికి ఎదురుగా నున్న సిటీ కళాశాలవద్ద సమావేశమైనారు. అక్కడ శాంతిపోషణ కోరకు తగిన ఏర్పాట్లు చేయడానికై వచ్చివున్న పోలీసులమీదా, డిప్యూటీ పోలీసుకమీషనర్లపైనా రాళ్ళు విపరీతంగా రువ్వబడినవి. నాయకులు, విద్యార్థులను ఎక్కడివాళ్ళను అక్కడికి వెళ్లిపొమ్మని నచ్చచెప్పినప్పటికీ పోలీసులు బాష్పవాయువు ఉపయోగించినప్పటికీ గూడా విద్యార్థులు కదల్లేదు.

రంగంలో గూండాల ప్రవేశం

ఈ సమయంలో చుట్టుపట్లప్రాంతాల్లో వుండే గూండాలు పెద్దసంఖ్యలో "హిందూస్తాన్ తిరోగమిస్తోంది – పాకిస్తాన్ పురోగమిస్తోంది" అన్న నినాదాన్నీ, ఇంకా అట్టి ఇతర నినాదాలనూ చేసుకుంటూ అక్కడికి వచ్చినారు. హైకోర్టు సమీపనున్న పోలీసు స్టేషనుకు ఆ జనసమూహం నిప్పంటించినది. అప్పుడు ఒక అగ్నిమాపక యంత్రం అక్కడికివస్తే, దానిమీద రాళ్లు రువ్వి యంత్రానికి నష్టం కల్గించినారు. అంతేగాదు, ఆ యంత్రం మీదపనిచేసే మనుష్యులను గాయపరిచినారు. మంటలు చల్లార్పకుండా అడ్డగించినారు. పోలీసులను ఈ పరిస్థితి ఎదుర్కొన్నప్పుడు కాల్పులు చేయబడినవి. అయిదునార్లు కాల్పులు జరిగిన తరువాత పరిస్థితి అదుపులోకి వచ్చినది. ఈ కాల్పుల వల్ల ఒకవ్యక్తి మరణించినాడు. 7గురికి తీవ్రంగా గాయాలు తగిలినవి. చిల్లర గాయాలు తగిలిన ఇతరులు చికిత్స చేయబడి తిరిగి పంపివేయ బడినారు. హద్దుమీరి ప్రవర్తిస్తున్న మరొక గూండాల గుంపు పత్తర్‌గడ్డికి వెళ్లి, రోడ్డు మీద తిరుగుతూవున్న రైల్వే బస్సులను ముట్టడించి, నాశనంచేయడం మొదలుపెట్టినది. 8 లేక 6 బస్సులు నాశనం చేయబడినాయనీ, ఒకటి పూర్తిగా తగలపెట్టబడినదనీ తెలిసినది. బహిరంగంగా బస్సును తగలబెడుతున్న పరిస్థితి ఎదురైనప్పుడు పోలీసులు మళ్లీ తుపాకులు కాల్చినారు. ఈ కాల్పులవల్ల మరొకవ్యక్తి మరణించినాడు. కొంతమందికి గాయాలు తగిలినవి. ఈ తుపాకీకాల్పులవల్ల మరణించిన ఇద్దరు వ్యక్తులలో ఏవ్యక్తీగూడా విద్యార్థి కాదు. ఒక వ్యక్తి రిక్షానడిపేవాడనీ, రెండవవాడు సబ్బులకార్ఖానాలో పనిచేసే కార్మికుడనీ తెలిసినది. వీరుభయులు పోలీసు థానాను, రైల్వేబస్సును తగలబెట్టడంలో ప్రముఖ పాత్ర వహించినారని ఆరోపించబడింది. 3 వ తేదీన 19 గురు వ్యక్తులు ఆసుపత్రిలో వుండి చికిత్సపొందవలసిన రోగులుగా చేర్చబడినారు.

విధ్వంసక చర్యలు

ఈ గూండాగిరీ పనులన్నిటినీ ఏదో విధంగా అశాంతి, అలజడి, గందరగోళం కలిగించాలని చూచే వివిధవర్గాలకు చెందినవ్యక్తులు ప్రేరేపించారన్న విషయం బాగా తెలిసిందే. విద్యార్థుల ఊరేగింపుకు వెంట వచ్చిన పెద్దగుంపులు ఊరేగింపులో కలిసిపోయిన గుంపులు రాజా ప్రతాపగిర్జీ కోటలోపలికి జొరబడి, అక్కడ జరుగుతూవున్న మహిళా సమావేశాన్ని చెదరగొట్టి, అక్కడ వున్న ముఖ్యమంత్రి గారి కారుపైగల జాతీయ పతాకాన్ని పీకివేసి, ఆ కారును నిప్పంటించి బూడిదపాలు చేశారు. ఊరేగింపులో ఉన్న అసాంఘిక శక్తులు దారిపొడుగునా మునిసిపాలిటీ దీపాలపైనా, దారినిపొయ్యేకార్లపైనా రాళ్ళుపెట్టి కొట్టినారు. మునిసిపాలిటీ దీపాలకు కలిగిన నష్టమే దాదాపు రూ. 40,000 లని మదింపు చేయబడినవి. నగరంలో జనసమ్మర్దంగల ప్రదేశంలో వడిరాత్రి వరకూ శాంతిభద్రతలను లెక్కచేయకుండా విపరీతంగా రాళ్ళురువ్వడం, గూండాగిరీ పనులుచేయడం మితిమీరి పోయినది. ఇంతగా రెచ్చగొట్టబడినప్పటికీ, ప్రభుత్వంవారు, పోలీసులు ఎంతో సహనాన్ని ప్రదర్శించి, కఠినంగా ప్రవర్తించకుండా, కొంత ఉదారతచూపి పొరపాటు చేశారని చెప్పవలసివుంటుంది. జేళ్ళనుంచి ప్రేరేపించబడి కృతనిశ్చయులైన రౌడీలు విద్యార్థుల్లో కలిసిపోవడం వల్ల ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సుకోరి అత్యంతసహనాన్ని ప్రదర్శించిందనీ, ఎట్టి ప్రమాదం వాటిల్లకుండా రక్షించి, పరిస్థితిని అదుపులో పెట్టడం దుస్సాధ్యం అయినప్పుడే పోలీసు, మేజస్ట్రేటు ఉత్తరువుప్రకారం తుపాకీ కాల్పులు చేయవలసి వచ్చిందని, శాంతికాముకుడై, పక్షపాతం వహించని ఏ పౌరునికైనా స్పష్టంగా కనిపిస్తుంది.

మూడులక్షల రూపాయిల ఆస్తి నష్టం

ఆ రెండురోజులలో పబ్లికుఆస్తికి దాదాపు 3 లక్షల రూ. ల నష్టం వాటిల్లినదని అంచనా వేయబడినది. ఈ విధంగా పబ్లికు ఆస్తిని కొల్లగొట్టి నష్టపరచడాన్ని, రాళ్ళురువ్వి 150 మంది పోలీసులకు గాయాలు కలుగ చేయడాన్ని చూచి పేరు ప్రతిష్టలు గల ఏ ప్రభుత్వమైనా చర్యతీసు కొనకుండా ఉండలేదు.

4 వ తేదీ ఉదయం అమల్లో నున్న 144 సెక్షను లెక్కచేయకుండా ఒక ... [illegible] ... ముందు చేరి ప్రతిరోజూ కాల్పులవల్ల మరణించిన ఇద్దరు వ్యక్తుల శవాలను ఇవ్వమని అడగడం మొదలు పెట్టినారు. జేళ్ళనుంచి రెచ్చగొట్టబడిన సాంఘిక శత్రులసంపు ఒకటి మళ్లీ విద్యార్థి సమూహంలో కలిసి అతి ఆక్షేపణీయమైన వినాదాలు చేస్తూ ఉస్మానియా ఆసుపత్రి ముందు గుమిగూడింది. విద్యార్థులు పరిస్థితిని గమనించి జనసమూహాన్ని అదుపులోకి తేవడానికై సర్వవిధాలా ప్రయత్నించినారు. ఎటువారు అటు వెళ్ళిపోవలసిందని విద్యార్థులు ఆ గుంపును కోరినారు. కాని ప్రయోజనం లేకపోయినది.

ఆ సమూహంలో నుంచి ఒక గుంపు ఆసుపత్రిలోకి చొరబడినది. మరొక గుంపు అఫ్జల్‌గంజ్ పోలీసు ఠాణాను చుట్టుముట్టినది. వారు తీవ్రంగా రాళ్లు రువ్వడం మొదలు పెట్టినారు. పోలీసు జైర్లెస్ మోటారు ఒకదానికి నిప్పంటించినారు. మరణించిన ఇద్దరు వ్యక్తుల శవాలు వారి బంధువులకు అప్పగించబడగలవని నాయకులు హామీ ఇచ్చి నచ్చచెప్పినారు. కాని ప్రయోజనం లేకపోయినది. దాదాపు ఈ విధంగా మూడు గంటలసేపు గుమిగూడిన ప్రజలకు మంచిగానంగా వెళ్లిపోవలసిందని చెప్పినప్పటికీ లాభంలేకపోయినది. అప్పుడు ముందు హెచ్చరిక చేసిన తరువాతనే తుపాకులు కాల్చడమైనది. దానివల్ల మరి ఇద్దరు చనిపోయినారు. కొందరు గాయపడినారు. ఈ కాల్పుల తరువాత జన సమూహంలోనుంచి కొందరు పత్తర్‌ఘట్టీ వైపుకుపోయి అక్కడ తపాలాఫీసును నష్టపరిచినారు. ఈ రెండు రోజులలో గాయాలు తగిలి ఆసుపత్రిలో చేర్చబడినవారిసంఖ్య మొత్తం 171. వీరిలో 113 మందికి చికిత్స చేసి వారి ఇండ్లకు పంపివేయడమైనది. ఇప్పుడు ఉస్మానియా ఆసుపత్రిలో 58 మంది, సుల్తాన్‌బజారు ఆసుపత్రిలో ఒకరు చికిత్స పొందుతున్నారు. చనిపోయిన వారి మొత్తం సంఖ్య 7. వారిలో చాదర్‌ఘాట్ మాధ్యమిక పాఠశాలకు చెందిన విద్యార్థి ఒకడున్నాడు. ఇతరులు విద్యార్థులుకారు. వారు రాళ్లు రువ్వుతూ, ప్రభుత్వ ఆస్తిని నష్ట పరుస్తున్న గుండాల గుంపుకు చెందినవారు. గాయాలు తగిలిన వారికి సరియైన చికిత్స చేయడానికై ఏర్పాట్లు చేయబడినవి. వారి విషయం వారి బంధువులకు తెలియచేయబడినది. అవసరమైన సందర్భాలలో బంధువులకు ప్యాసులు, రవాణా సౌకర్యాలు కలిగించబడినవి. రోగులకు అవసరమైన అదనపు సౌకర్యాలు కలుగజేయవలసినదిగా వైద్యాధికారులకు ఆదేశాలు ఇవ్వబడినవి. ఒక్క శవం తాలూకు బంధువులెవ్వరో తెలుసుకొనడానికి ఎంత ప్రయత్నం చేసినా ఆచూకీ దొరకలేదు. మిగతా శవాలన్నీ వారి వారి బంధువులకు అప్పగించబడినవి.

హతులైన అమాయికులపట్ల ప్రభుత్వ సానుభూతి

నగరంలో కొందరు ప్రజలు విద్యార్థుల ఉద్యమాన్ని మహాపాతకమైన స్వార్థంకోసం వినియోగించుకొని, పోలీసులు తుపాకీ కాల్పులు సాగించవలసిన పరిస్థితిని కల్పించారన్న సంగతి ప్రభుత్వానికి తెలుసు. కాల్పులలో చనిపోయినవారు దారినపొయ్యే అమాయకులై ఆ సమయానికి అల్లరిమూకలలో కలిసివున్నవారై ఉండడం సహజమే. ఇటువంటి విషాదకరమైన సంఘటనలలో చనిపోయినవారిపట్ల, గాయపడినవారిపట్ల ప్రభుత్వం సానుభూతి కలిగి వున్నది. దుఃఖసాగరంలో మునిగివున్నవారి కుటుంబాలకు ప్రభుత్వం తమ సంతాపాన్ని తెలియజేస్తూ, అర్హులైనవారికి సాధ్యమైనంతవరకు సహాయం చేయడానికి సంకల్పించినది. హింసకు పూనుకొనే ఉద్దేశం లేకుండానే ఏ విధమైన ఆందోళనను ప్రారంభించినా అది చులాగ్గా తీవ్రమైన అల్లరులకు దారితీసి అవాంఛనీయమైన దుష్ఫలితాలకు దారితీయగలదని హైద్రాబాదు ప్రజలకు ఈ సంఘటనలను బట్టి కనువిప్పు కాగలదు. హైద్రాబాదు పౌరులంతా పరిస్థితి తీవ్రతను గమనించి ప్రశాంత, సాధారణ వాతావరణ పునరుద్ధరణకై సహకరించగలరని ప్రభుత్వం ఆశిస్తున్నది.

ముల్కీ సమస్యలో విద్యార్థులకు గల ఇబ్బందులకు, ఇతర ప్రజావర్గాల వాంఛితాలకు సంబంధించినంతవరకు నియమించబడిన మంత్రివర్గ ఉపసంఘం సమస్యను సాంగోపాంగంగా పరిశీలించి రాజ్యాంగపరిమితులకులోబడి రాష్ట్రంలోని స్థానిక ప్రజలు ఏ ఉద్యోగాలకు అర్హులో, ఆ ఉద్యోగాలలో ప్రాధాన్యం ఇచ్చే విషయమై ఏర్పాట్లు చేయడం జరుగగలదని ప్రభుత్వమూ, ముఖ్యమంత్రి అనేకమార్లు స్పష్టీకరించి ఉన్నారు. రాష్ట్రంలో నియామకాల సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ఆతురతపొందవది. ఈవిషయంలో ప్రభుత్వం ఇతరులెవ్వరికీ తీసిపోరు. ఇటువంటి సమస్యలు విద్యార్థి ఉద్యమం పేరుతో ఆందోళనను లేవదీయడం వల్ల పరిష్కారం కావు. పెద్దవాళ్లైన విద్యార్థులను సాహసులైన కొందరు వ్యక్తులు వారి లక్ష్యసాధనకు వినియోగించుకోవడం మిక్కిలి శోచనీయం. తమ వలలో వేసుకోవడానికై ప్రయత్నించిన ఆ శక్తులు తారసించి పైబడి వారితో విరుపుగల సంబంధాలన్నీ తెంచుకోవలసిందని ప్రభుత్వం విద్యార్థులకు విజ్ఞప్తిచేస్తున్నది. విద్యార్థులు వెంటనే వారి ఉద్యమాన్ని విరమించి ఊరేగింపులు, ఇతర ప్రదర్శనం చేయడం మానివేయాలి. ... [illegible] ... ప్రభుత్వం అత్యంత సానుభూతితో పరిశీలిస్తుందనీ హామీ ఇవ్వబడు...

భారతీయ క్రికెట్ యోధులకు బి.ఎస్.ఏ. కంపెనీవారి బహూకరణ

టెస్టుపందెములకు ఇంగ్లండు వెళ్లిన భారతీయ క్రికెట్‌జట్టు ఆగస్టు మొదట వార్విక్‌షైర్ జట్టుతో ఆడుటకు బర్మింగ్‌హాం వెళ్లినపుడు కాప్టెను హజారే, వైస్ కాప్టెను అధికారి తమ స్వంతానికి కావలసిన సైకిళ్ళను కొనుక్కొనుటకుగాను బి. ఎస్. ఎ. వర్క్సును సందర్శించారు. ఈఫోటోలో ఉన్నవారు ఎడమవైపునుంచి బి. ఎస్. ఎ. ఎగుమతి మానేజరు డబ్ల్యు. యల్. రాసన్ (వీరు ఉత్తర ప్రదేశ్‌లోని ఫైజాబాద్‌లో జన్మించారు), భారతీయజట్టు కాప్టెను వి. ఎస్. హజారే, హెచ్. ఆర్. అధికారి, బి. ఎస్. ఎ. సేల్సు డైరెక్టర్ యస్. యఫ్. డిగ్‌బీ. హజారే తనకు బి. యస్. ఎ. త్రీస్పీడ్ గేర్ గల టూరిస్టును, అధికారి బి. ఎస్. ఎ త్రీ-స్పీడ్‌గేర్‌ను హబ్‌బైట్‌ను కలిగినలైట్ టూరిస్టును తీసికొన్నారు. అధికారి తన భార్యకుగాను ఒక స్ట్రీమ్‌లైట్ స్పోర్ట్సురోడ్‌స్టర్‌ను తీసికొన్నారు. వీరు వీటిని కొనుక్కొనదలచిరిగాని బి. ఎస్. ఎ. సేల్సు డైరెక్టరు యస్. యఫ్. డిగ్‌బీగారు ఈ అవకాశమును పురస్కరించుకు భారతీయజట్టు ఇంగ్లండు చేరినప్పటినుంచీ క్రికెట్ ఆటలో ప్రదర్శించిన విశేషనైపుణికిని, సుహృద్భావమునకును తమ ప్రశంసను ప్రకటింపగోరుచు, తమ హృదయపూర్వక శుభాకాంక్షలతో సమర్పించుచున్న బహూకరణలుగనే వీటిని స్వీకరించవలసినదిగ హజారే, అధికార్లను కోరిరి.

క్రీడారంగం:

రత్నంస్మారక చదరంగం పోటీలు

రెండవ సెమిఫైనల్‌లో గణపతి గెలుపు

మద్రాసు, సెప్టెంబరు 7: రత్నంస్మారక చదరంగం పోటీలలో నేను రెండవ సెమిఫైనలులో పి. గణపతి, పి. ఎస్. వైద్యనాథన్‌పై గెలిచాడు. మొదటి సెమిఫైనల్‌లో గెలిచిన ఎ. శ్రీరాములు, పి. గణపతి ఇప్పుడు ఫైనల్ ఆడుతున్నారు. 3వ స్థానం ఒకరికి ఇచ్చేందుకు సెమిఫైనల్సులో ఓడిన టి. ఎస్. కృష్ణన్. వైద్యనాథన్ లకు ఒక మాచ్ ఏర్పాటుచేశారు.

రాష్ట్ర చదరంగసమితి కార్యవర్గ ఎన్నికలు

మద్రాస్, సెప్టెంబరు 7: మద్రాస్ రాష్ట్ర చదరంగసమితి సర్వసభ్య సమావేశం నేడు చెన్నపురి ఆంధ్రమహాసభలో టి. ఎ. కృష్ణమాచారి గారి అధ్యక్షతను జరిగింది. ఈయేడాది ఈ దిగువవారు కార్యనిర్వాహకవర్గంగా ఎన్నికైనారు. అధ్యక్షుడు బులుసు సాంబమూర్తిగారు, ఉపాధ్యక్షుడు ఆర్. మదనగోపాల నాయుడు, పి. ధిరియొబాల్డ్, సి. జె. పి. రామానుజదాసు, టి. ఆర్. ముత్తువేలు గార్లు. గౌరవ కార్యదర్శులు:-టి. ఎ. సూరి, ఎస్. కె. నరసింహన్‌గార్లు. గౌ. కోశాధిపతి ఎన్. సి. కృష్ణమాచార్యులు. సభ్యులు–ఎస్. ఐ. ఎ. ఎ. మద్రాసు, ఈస్టు ఏషియాటిక్ చెస్‌క్లబ్బు, మదరాసు కాస్మాపాలిటన్‌క్లబ్బు, ఏలూరు కోయంబత్తూరు చదరంగమండలి, ఎ. కమలాదేవి, కె. వి. నీలకంఠన్, ఎస్. వెంకట్రామన్, ఎ. వి. శ్రీరాములు, వి. రాజగోపాలన్, ఆర్. గణపతి, కె. నటరాజన్, టి. సుబ్రహ్మణ్య శెట్టి గార్లు. పి. ఎస్. వైద్యనాథన్, బి.ఎస్. గోవిందరాజులు నాయుడు, జె. వి. నీలకంఠన్ గార్లతో నిబంధనల కమిటీ ఏర్పాటు చేశారు.

ఉపాధ్యాయులపై వృత్తిపన్ను తొలగింపు

అనంతపురం జిల్లాబోర్డు నిర్ణయానికి అభినందన

అనంతపురం, సెప్టెంబరు 5: జిల్లా బోర్డు ఉపాధ్యాయుల ఆర్థికపరిస్థితులు దుర్భరముగా వున్నందున ఈ నెల 1 నుంచీ వారివద్ద వృత్తిపన్ను వసూలు చేయుటను మానివేయుటకు ఈ జిల్లా బోర్డువారు నిర్ణయించారు. ఇందుకు బోర్డును ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు. ఇట్లాగే కదిరి, కల్యాణదుర్గం తాలూకాలలో మతేరియా భత్యం ఇవ్వాలని వారు అభ్యర్థిస్తున్నారు.

రేడియో

బుధవారం, సెప్టెంబరు 10వతేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 మదరాసు (బి) వలె, 7-30 మద్రాసు (ఎ) వలె, 8 ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మద్రాసు (బి) వలె, 1-30 మద్రాసు (ఎ) వలె, 1-40 హిందీలో వా॥, 1-50 తెలుగున వా॥, 2 మద్రాసు (బి) వలె, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు. 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 వాసా కృష్ణమూర్తి వీణ 5-50 కర్ణపాఠం చంద్రమౌళి, 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం 6-20 విజయవాడ రేడియోఆర్కెస్ట్రా, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సంగీత శిక్షణ; 7-45 మద్రాసు (బి) వలె, 8 వాసా కృష్ణమూర్తి వీణ, 8-30 కర్ణపాఠం చంద్రమౌళి, 9 ఆంగ్లమున వా॥, 9-15 శ్రోతలు కోరిన పాటలు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం, 7-15 తమిళమున వా॥, 7-30 యం. కె. కనకాంబాల్ వీణ, 8 ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం), 1 ను హిందీ మంజరి, 1-30 గీతమంజరి (రి), 1-40 హిందీలో వా॥, 1-50 గానమంజరి (రి), 2 తమిళమున వా॥, 2-10 మద్రాసు (బి) వలె, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, 4-30 పాశ్చాత్య సంగీతం (రి),

సా॥ 5-30 దత్తోపంత్ పత్రీకర్ (గాత్రం), 6 ఆంగ్లమున వా॥, 6-10 స్థానిక ప్రకటనలు-వాతావరణం-వాణిజ్యవా॥(ఆంగ్లం), 6-20 ప్రేమా దొరైస్వామి (గాత్రం), 7 తిరుక్కురళ్ నుండి పాటలు, 7-15 తమిళమున వా॥, 7-30 జంత్ర సమ్మేళనము, 7-45 మహోమున్నేట్రం(తమిళం), 8 రాజంపుష్పవనం (గాత్రం), 8-30 పట్టినత్తార్ పాటలు (రి), 9 ఆంగ్లమున వా॥, 9-15 సినిం రివ్యూ (ఆంగ్లం), 9-30 మదరాసు (బి) వలె,

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 అరియకుడి రామానుజయ్యంగార్ (రి), 7-30 మద్రాసు (ఎ) వలె,

మ॥ 12 కార్మికుల కార్యక్రమం, 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, 1 గీతమాలిక (రి), 1-30 ఆంగ్లమున వా॥, 1-40 గీతమంజరి(రి), 1-50 తెలుగున వా॥, 2 గోటువాద్యము-నిలయ విద్వాంసు, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, 4-30 మద్రాసు (ఎ) వలె,

సా॥ 5-30 మద్రాసు(ఎ)వలె, 6-20 టి. చౌడయ్య: వయొలిన్, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మదరాసు (ఎ) వలె, 7-45 రాష్ట్రం పరిపాలనా విషయాలు, 8 ఆడజన్మ నాటిక: కొడవటిగంటి కుటుంబరావు, 8-30 మద్రాసు (ఎ) వలె, 9-30 గోష్ఠి గానము.

హైదరాబాదు

ఉ 7 తెలుగున వా॥ 7-15 ఎం. జి. ఎ. నారాయణ్: వేణు రావు, 7-45 ఖ్యాల్ దేశ్: ఎ. ఎస్. గోస్వామి, 8 ఆంగ్లమున వా॥ 8-15 ఘజలే, మహమ్మద్ వజీర్, 8-30 అబ్దుల్ క్వాయుం ఖాన్ బాక్వే, 8-45 ఖ్యాల్ గౌడ్ సారంగ్: వి. ఎస్. గోస్వామి, 9 ఉర్దూలో వా॥

మ 12-30 భజనావళి (రి) 12-50 మహారాష్ట్రమున వా॥ 1 తిలక్ మహమ్మద్ (రి) 1-10 గానమంజూష, 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గానమాధురి (రి) 1-50 తెలుగున వా॥

సా 5-30 పిల్లల కార్యక్రమం, 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు, 6-15 ఘజలే మహమ్మద్ వజీర్ 6-30 సితార్ అబ్దుల్ క్వాయుంఖాన్ బాక్వే, 6-45 గ్రామసీమ, 7 తెలుగున వా॥ 7-15 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-15 (ఆంగ్ల ప్రసంగం) 8-30 శాస్త్రీయ సంగీతం, 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9.30 ఉర్దూనాటిక.

సోంపేటలో వీధులు వూడ్చేవారి సమ్మె

సోంపేట, సెప్టెంబర్ 4: స్థానిక మద్యనిషేధ శాఖవారు, వీధులువూడ్చే వారిని కొందరిని త్రాగినారన్న ఆరోపణపై అరెస్టుచేశారు. వారిని పూచీపై విడుదలచేయుటకు కూడ అంగీకరించలేదు. దానిమీదట వీధులు వూడ్చేవారంతా పని మానివేశారు. గ్రామంలో కలరావుండడంవల్ల ఈ సమ్మెమూలాన ఏమి ప్రమాదము కలుగునో అని ప్రజలు భయపడుతున్నారు.

...తున్నది. పరిస్థితులను పూర్తిగా అర్థంచేసుకోకుండా పత్రికా ప్రకటనల ద్వారా కేవలం ఆవేశంతో ప్రభుత్వ చర్యలకువిరసన తెలిపినట్టివారు వాస్తవ పరిస్థితులను బాగా తెలుసుకోగలరని ప్రభుత్వం ఆశిస్తున్నది. నగరంలో తిరిగి అల్లరులను రేపదలంచుకొన్నవారి దుష్ప్రయత్నాలన్నిటినీ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా అణచివేయగలదనీ, నగరంలో దౌర్జన్య కాండను, భయాందోళనలను తిరిగి లేకెత్తింప జూస్తున్న వారిపై ఎటువంటి దయాదాక్షిణ్యాలు చూపబడవనీ, అసాంఘిక శక్తులన్నిటికీ ముఖ్యమంత్రి చేసిన హెచ్చరికను ప్రభుత్వం పునరుద్ఘాటిస్తున్నది.

నిన్నటిదినం విధించిన కర్ఫ్యూవల్ల పౌరులకు చాలా అసౌకర్యం కలిగి ఉండవచ్చు. కాని ప్రశాంత వాతావరణాన్ని పునరుద్ధరించుకొనదానికి అది ఎంతో ... [illegible] ... అయింది. అత్యంతావశ్యకమైన శాంతి, ... [illegible] ... పౌరులందరూ ప్రభుత్వంతో సహకరించ గలరని ఆశింప బడుతున్నది.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.